ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 3, ఆగస్టు 2022 | 16 పేజీలు



## బైకును ఢీకొన్న ఎమ్మెల్యే రాములు నాయక్ కారు



రఘునాథపాలెం ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ కారు మంగళవారం బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామేపల్లికి చెందిన భూక్యా అంజి కారేపల్లి మండలం బీక్యా తండాకు చెందిన గోగులోత్ పవన్ కల్యాణ్ ఇద్దరు స్నేహితులు వీరి ప్రతి రోజు ఖమ్మం నగరంలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేసేందుకు వస్తారు. ఈ క్రమంలో మంగళవారం వారు బైక్‌పై బయలేద్దరారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ శివారు పెట్రోల్ బాంకు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన స్పీడ్ కంట్రోల్ డ్రమ్ముల వద్ద ఖమ్మం నుంచి కారేపల్లి వెళుతున్న ఎమ్మెల్యే రాములు నాయక్ కారు బలంగా బైకును ఢీకొట్టింది. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆటో ద్వారా ఖమ్మం తరలిస్తుండగా 108 వాహనం వచ్చి వారిని ఆస్పత్రికి తరలించారు.

# సర్దుబాటుతో సమస్య తీరేనా..?








ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం :

నూతన రెవెన్యూ చట్టం అమలు అధికారులకు కొంత సవాల్‌గానే మారింది. ఏడాదిన్నర క్రితం వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసిన ప్రభుత్వం తాజాగా సర్దుబాటుకు ఉపక్రమించింది. వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమించే ప్రక్రియను చేపట్టింది. అయితే సర్దుబాటుపై వీఆర్వోలలో అయిష్టత వ్యక్తమవుతుండగా మరో వైపు న్యాయ స్థానంలో ఈ కేసు విచారణలో ఉంది. దీంతో ప్రస్తుతం వీఆర్వోలు ఆర్డర్లు అందుకున్నా న్యాయ స్థానం తీర్పు ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సి ఉంది. సర్దుబాటులో భాగంగా ఉమ్మడి జిల్లాలో లాటరీ పద్ధతి ద్వారా 615 మంది వీఆర్వోలకు జూనియర్ అసిస్టెంట్‌లుగా ఇరు జిల్లాల కలెక్టర్లు మంగళవారం ఆర్డర్లు అందచేశారు.

2లో..




## కడుపుకోతను మిగిల్చిన
# సర్కార్ నిర్లక్ష్యం

- వైద్యుల నిర్లక్ష్యంతో కడుపులోనే శిశువు మృతి
- ప్రాణం పోస్తారని వస్తే ప్రాణం తీశారు...
- సర్కార్ దవాఖానాలో పెరుగుతున్న శిశుమరణాలు
- దృష్టి సారించని జిల్లా అధికారులు
- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు...
- రామవరం మాతాశిశు ఆస్పత్రి ఎదుట నిరసన

కొత్తగూడెం, ప్రభాతవార్త : నవమాసాలు మోసిన తల్లి తన బిడ్డకు జన్మనిచ్చి తన ఆలనా పాలనా చూసుకోవాలని... తన కడుపులో ఉన్న శిశువును జాగ్రత్తగా చూసుకోవాలని... ప్రాణాలు పోయేంతగా పురిటినొప్పులు వచ్చినా కానీ వాటిని భరించి ఈ భూమి మీదకు మరో ప్రాణం పోస్తుంది తల్లి... అలాంటి తల్లికి కడుపుకోతను మిగిల్చారు సర్కార్ దవాఖానా వైద్యులు... పురిటినొప్పులతో బాధపడుతూ డెలివరీ కోసం వచ్చిన ఆ తల్లిని సరిగా పట్టించుకోకపోవడం వల్లనే ఇంకా భూమిమీదకు రాకుండానే ఆ శిశువు కన్నుమూసింది... తాను గర్భందాల్చినట్లు తెలుసుకున్న నాటి నుంచి బిడ్డకు జన్మనిచ్చేంత వరకు గర్భిణీలు ఎంతో జాగ్రత్తలు పాటిస్తారు... అలా తొమ్మిది నెలలు తన కడుపులో మోసిన తరువాత తన బిడ్డను అపురూపంగా చూసుకుందామని మురిసి పోయిన ఆ తల్లికి చేదు అనుభవం ఎదురైంది...

2లో..



## రేపటి నుండే
# ఉచిత బియ్యం పంపిణీ

ఒక్కొక్కరికి 15 కేజీల ఉచిత రేషన్ బియ్యం

ఈ నెల 19వ తేదీ వరకు పంపిణీ

జిల్లా పౌరసరఫరాల అధికారి పీ.ఎన్.ఎస్.ప్రసాద్

భద్రాచలం, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఆగష్టు మాసంకు సంబంధించి తెల్ల రేషన్ కార్డు దారులకు శుభవార్త తెలియజేసింది. గత ఏప్రిల్ నెల నుండి సెప్టెంబర్ 2022కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్‌కార్డుదారులందరికి నెలకు 5 కేజీలు బియ్యం ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించింది. అట్టి బియ్యం సరఫరా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ మరియు మే నెలల్లో కొన్ని సాంకేతిక కారణాల వలన నిలిచిపోయింది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఇటు తెల్లరేషన్‌కార్డుదారులు, అటు బిజేపీ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకురాగా ఎట్టకేలకు జూన్, జూలై నెలల నుండి పంపిణీ ప్రారంభించింది. అయితే ఏప్రిల్, మేకు సంబంధించిన 10 కేజీల బియ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ కోట కింద కేటాయించే 5 కేజీలు బియ్యం మొత్తం కలిపి కార్డులోని ప్రతి ఒక్క సభ్యుడికి 15 కేజీల బియ్యం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే ఇటీవల జూలై మాసంలో భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అయిన పరిస్థితుల్లో

2లో...

## ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారంగా అడుగులు

పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించే స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్థల పరిశీలన

దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

16లో...

# కడుపుకోతను మిగిల్చిన 'సర్కార్'

మొదటి పేజీ తరువాయి

నాకు బిడ్డ పుడుతోందని ఆశపడ్డ ఆ తండ్రికి కన్నీరే మిగిలింది... సర్కార్ వైద్యులు చేసిన నిర్వాకంతో ఆ కుటుంబం మొత్తం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది... ఇంకా కళ్లు తెరవని ఆ బిడ్డను కడుపులోనే కడతేర్చిన కసాయి వైద్యుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖానాలు అంటేనే ప్రజల్లో ఎక్కడో ఒక మూలన నమ్మకం ఉండేది... ఇప్పుడు వరుసగా జరుగుతున్న దారుణాలను చూసిన వారంతా ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటేనే భయపడే స్థితికి తీసుకొస్తున్నారు వైద్యులు. వైద్యమో రామచంద్ర అంటూ ప్రభుత్వ దవాఖానాలకు వచ్చే వారిపట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఇలాంటి సంఘటనలకు కారణమతోందని బాధితులు చెప్పున్నారు. వామ్మో.. ప్రభుత్వ ఆస్పత్రా.. అక్కడి వెళ్లలేం... ఇలాగైనా చస్తామే కానీ అక్కడికి వెళ్లి దిక్కులేని చావు చావడం మాకు ఇష్టం లేదంటూ పలువురు చెప్పకనే చెప్తున్నారు. ఇలాంటి సంఘటనలు విన్న వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఉన్నతాధికారులు సరైన దృష్టి సారించకపోవడం వల్లనే ఇలా జరుగుతోందని చెప్తున్నారు. కళకలాకు కేరాఫ్‌గా మాతాశిశు ఆరోగ్య కేంద్రం మారుతోందనే మాటలు వినిపిస్తున్నాయి.

## ప్రాణం పోస్తారని వస్తే ప్రాణం తీశారు...

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని న్యూగొల్లగూడెం ప్రాంతానికి చెందిన గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు పురిటినొప్పులు రావడంతో డెలివరీ కోసం రామవరంలో ఉన్న ఎంసీహెచ్‌కు తీసుకొచ్చారు. విపరీతమైన నొప్పి రావడంతో కాన్పు గదిలోకి తీసుకెళ్లారు. రాత్రి 9 .45 గంటలకు డెలివరీ చేసి చనిపోయిన పిండాన్ని బయటికి తీసినట్లు బాధితులు పేర్కొంటున్నారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్ కూడా లేరని, నర్సులు కూడా కాన్పు గదిలో ఉండకుండా బయటికి వచ్చి తమ గదుల్లో ముచ్చట్లు చెప్పుకుంటున్నారని, పిండం తల బయటికి వచ్చిందని చెప్పిన తర్వాత నర్సులు లోపలికి వెళ్లి మృతి చెందిన పిండాన్ని బయటికి తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. నా భార్య, బిడ్డను కాపాడుతారని తీసుకొస్తే ఇంకా లోకంలోకి రాని పిండాన్ని కడుపులోనే ఖతం చేశారంటూ సదరు బాధితురాలి భర్త వైద్యులు, సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ భార్యలకైతే పదిమంది డాక్టర్లు ఉండి డెలివరీలు చేస్తారు. సామాన్య ప్రజల కోసం పేదల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆస్పత్రుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని చనిపోయిన శిశువును ఇప్పుడు ఎవరు బతికిస్తారని, ప్రభుత్వ ఆస్పత్రిలో సిజేరియన్ చేయవద్దని మంత్రి హరీష్‌రావు చెప్పిన అంశానిని పాటిస్తూ అత్యవసరమైన కూడా సిజేరియన్ చేయకుండా గర్భంలోనే పిండాల్ని చంపుతారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## దృష్టి సారించని జిల్లా అధికారులు

జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం ఆస్పత్రుల్లో సౌకర్యాలను అందించేందుకు నిధులను కేటాయిస్తోంది. కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో అనుసంధానంగా ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని రామవరంలో నూతనంగా నిర్మించారు. అయితే నూతనంగా నిర్మించిన ఆస్పత్రిలో సరైన సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ ఏడాది వేసవి కాలంలో డెలివరీ కోసం వచ్చిన గర్భిణీలు, వారి సహాయకులు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షం రావడంతో వేసవి కాలంలో చెట్లు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అయితే మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో జనరేటర్ లేకపోవడంతో ఒక రోజంతా తల్లులు, చంటిపిల్లలు, వారి సహాయకులు అనేక ఇబ్బందులు పడ్డారు. కొంత మంది అయితే చెట్ల నీడన సేదతీరే పరిస్థితులు దాపురించాయి. అదే కాకుండా సుమారు నెలరోజుల క్రితం నాలుగు నెలల చిన్నారి శ్వాస సంబంధమైన వ్యాధితో బాధపడుతూ వెంటిలేషన్ అవసరం ఉంది. అయితే సదరు చిన్నారిని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో వెంటిలేషన్‌పై ఉంచారు. ఆ సమయంలో ఒక అరగంట సేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో శ్వాస అందక చిన్నారి మృతి చెందింది. ఇలా వరుస సంఘటనలు జరుగుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదనే చెప్పాలి. తాజాగా గర్భిణీ పురిటినొప్పులతో ఆస్పత్రికి వస్తే వైద్యులు కాన్పు చేయకుండానే వదిలేయడంతో కడుపులోనే పిండం చనిపోయింది.

## కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు...

అభంశుభం తెలియని మా బిడ్డను... అసలు ఇంకా భూమీమీదకే రాని నా బిడ్డను డాక్టర్లే చంపేశారంటూ ఆ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు అందరినీ కలచి వేస్తోంది... వైద్యులు నిర్లక్ష్యమే కారణమంటూ... నిరుపేదలు ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే ఇలా చులకనగా చూస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా అధికారులు, లేక పెద్దసార్‌ల భార్యలు, పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించే మీరు... మాలాంటి పేదలంటే ఎందుకు అంత చులకన భావం అంటూ వారు ప్రశ్నించారు. ప్రాణం నిలబెట్టాల్సిన వారు ప్రాణాలు తీసేస్తుంటే ఇంకా మేమెక్కడికి వెళ్లాలంటూ వారు రోదిస్తున్న తీరు ఆస్పత్రికి వచ్చే వారికి కూడా కన్నీటిని తెప్పిస్తోంది.

## రామవరం మాతాశిశు ఆస్పత్రి ఎదుట నిరసన...

నా భార్యకు నొప్పులు వస్తున్నాయని సోమవారం ఉదయం 7 గంటలకు ఆస్పత్రికి తీసుకొచ్చాను. అప్పుడు వస్తే 11 గంటలకు డాక్టర్ పిలిచారు. 11.30 గంటలకు కిందికి వచ్చాడు. 12.30 గంటలకు డెలివరీ గదిలోకి తీసుకెళ్లిన వారు రాత్రి 7 గంటలకు డెలివరీ చేశారు. నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయండి అంటూ నా భార్య ప్రాధేయపడినా డాక్టర్లు కనికరించలేదు. డ్యూటీ డాక్టర్ కూడా లేరు. నర్సులు కూడా తమ గదుల్లోనే ఉండిపోయారు. మా వాళ్లు చూసి కాన్పు అవుతోందని, తల బయటికి వచ్చిందని చెప్తే అప్పుడు నర్సులు వెళ్లారు. చనిపోయిన పిండాన్ని బయటికి తీశారు. అయితే బిడ్డ పుట్టిన వెంటనే ఏడవలేదని తెలిసి ఎక్కడో మూలన బతుకుతుందనే ఆశతో నా భార్య, పుట్టిన బిడ్డను తీసుకొని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాం. అక్కడి వైద్యులు పరీక్షించి బిడ్డ నాలుగు గంటల ముందే





చనిపోయాడని, చనిపోయిన బిడ్డను ఎలా తీసుకొస్తారంటూ మాకు చెప్పారు. అప్పుడు మాకు తెలిసింది మా బిడ్డ చనిపోయిందని. రాత్రి అక్కడే ఉండి మంగళవారం ఉదయమే రామవరం మాతాశిశు కేంద్రానికి వచ్చాం. ఎవరూ మమ్మల్ని పట్టించుకోలేదు. ఇదేమిటని అడిగితే రాత్రే మీరు వెళ్లిపోయారు గా మళ్లీ ఎందుకు వచ్చారంటూ ఏఎన్ఎంలు కసురుకున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యమే ఇందుకు కారణం. సరిగా వైద్యం అందించి ఉంటే నా బిడ్డ బ్రతికేవాడంటూ తండ్రి రోధించాడు. జనాల ప్రాణాలు తీయడానికేనా ఆస్పత్రి కట్టించింది అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## డబ్బులిచ్చే వారికి మంచిగా సేవలు...

మాతాశిశు ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ చేసే గైనకాలజిస్టులు అందరూ కొత్తగూడెంలో ప్రైవేట్ ఆస్పత్రులను నడిపిస్తున్నవారే. అయితే తమ ఆస్పత్రుల్లో గర్భిణీలకు పరీక్షలు చేసి ప్రభుత్వ ఆస్పత్రులకు రిఫర్ చేస్తుండగా, నార్మల్ డెలివరీలు అయ్యే వారిని ప్రభుత్వ ఆస్పత్రులకు తరలిస్తూ... సిజేరియన్ అయితే మాత్రం తమ క్లినిక్‌లలోనే ఉంచుకొని ఆపరేషన్లు చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. కొంత మంది వైద్యులు అయితే ముందుగానే డెలివరీకి రూ.5 వేల వరకు తీసుకొని ఆ తరువాత కాన్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం అందరికీ తెలిసినా ఎవరూ దీనిపై నోరు మెదపరు. డబ్బులు ఇవ్వని వారిని ఒక రకంగా, డబ్బులు ఇచ్చే వారిని ఇంకో రకంగా చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

### ఈ విషయమై ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారస్వామిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా...

సోమవారం ఉదయం 10.30 గంటలకు ఆస్పత్రిలో చేర్పించుకున్నారు. నార్మల్ డెలివరీ అవుతుందనే ఆపారు. నార్మల్ డెలివరీ కోసం గర్భిణీలను వాకింగ్ చేయిస్తారు. అలా వాకింగ్ చేసే సమయంలో ఏదైనా జరిగి ఉండవచ్చు. కావాలనే ఆరోపణలు చేస్తున్నారు. రాత్రి సమయంలో వైద్యులు ఉన్నారు. స్త్రీ వైద్య నిపుణులు కూడా ఉన్నారు. ఇదంతా వారి తప్పిదమే... తమదేం తప్పు లేదు అంటూ సూపరింటెండెంట్ చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# బియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి

బియ్యం పంపిణీ కార్యక్రమం తీవ్ర జాప్యం జరిగింది. సుమారు కొన్ని ప్రాంతాల్లో 27వ తారీఖు వరకు వరద ప్రభావిత ప్రాంతాలైన భద్రాద్రికొత్తగూడెం వంటి జిల్లాల్లో 28వ తారీఖు వరకు జూలై మాసం బియ్యం పంపిణీ జరిగింది. దీనితో ఆగష్టు నెలకు పంపిణీ చేయాల్సిన బియ్యం చౌకదుకాణాలకు కేటాయించడంలో జాప్యం జరిగింది. అంతేకాక స్టేజ్ 1 నుండి స్టేజ్ 2 పాయింట్లకు బియ్యం సరఫరా సరైన సమయంలో చేరకపోవడం స్టేజ్ 2 నుండి చౌకదుకాణాలకు బియ్యం సరఫరా మరింత జాప్యం జరగడం జరిగింది. అందువలన ప్రభుత్వం ఈ నెల గురువారం 4వ తారీఖు నుండి పంపిణీ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే భద్రాద్రికొత్తగూడెం, కొమరంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్ జిల్లాలలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. ఇట్టి ఫోర్టిఫైడ్ బియ్యం స్థానిక జిల్లాలలో అందుబాటులో లేకపోవడంతో వరంగల్ జిల్లా నుండి అధిక భాగం భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు సరఫరా చేయడం తీవ్ర జాప్యం జరగడానికి కారణమవుతుంది. దీనితో సకాలంలో చౌకదుకాణాలకు బియ్యం చేరక నిర్ణీత వ్యవధిలో కార్డుదారులకు బియ్యం సరఫరా చేయడం సాధ్యం కావడం లేదు. దీనిపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి సకాలంలో స్టేజ్ 2 నుండి చౌకదుకాణాలకు బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చౌక దుకాణ డీలర్లు కోరుతున్నారు.

## భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ....

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆగష్టు నెలకు గాను 2,75,992 తెల్లరేషన్‌కార్డులు, 18,821 అంత్యోదయ అన్నయోజన కార్డులు, 4 అన్నపూర్ణకార్డులు మొత్తం 2,94,817 రేషన్‌కార్డులు కలిగి ఉన్నవి. ఇట్టి కార్డులకు గాను జిల్లా వ్యాప్తంగా 13,226.485 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించడం జరిగింది. అయితే ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా 5 శాతం కూడా బియ్యం చౌకదుకాణాలకు చేరినట్టు లేదు. ఇంకా రెండు సమయం మిగిలి ఉండగా ఇంత భారీ స్థాయిలో బియ్యం చౌకదుకాణాలకు ఎప్పుడుచేరుతాయని, ఎప్పుడు పంపిణీ ప్రారంభం అవుతుందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## జిల్లా పౌరసరఫరాల అధికారి పి.ఎన్.ఎస్.ప్రసాద్ వివరణ ....

రేపటి నుండి ప్రారంభం కానున్న తెల్లకార్డులపై ఉచిత బియ్యం పంపిణీకి సర్వం సిద్ధం చేశామని, రేపటిలోగా ప్రతి చౌక దుకాణానికు బియ్యం సరఫరా చేయబడుతుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని జిల్లా పౌరసరఫరాల అధికారి పి.ఎన్.ఎస్.ప్రసాద్ తెలియజేశారు. జిల్లాలో ఉన్న స్టేజ్ 2 పాయింట్ల నుండి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నామని అవసరమైతే ఈ రెండు రోజుల్లో మరిన్ని లారీలు పెట్టి ప్రతి చౌకదుకాణంకు బియ్యం చేరేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ప్రతి చౌకదుకాణం నందు గురువారం నుండి బియ్యం పంపిణీ ప్రారంభం అయ్యేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

# సర్దుబాటులో సమస్య తీరేనా..?

మొదటి పేజీ తరువాయి

వీఆర్‌వో(గ్రామ రెవెన్యూ అధికారి)లను రెవెన్యూశాఖను మినహాయించి ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంపై వీఆర్‌వోల సంఘాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం.121 ప్రతిపై వీఆర్‌వోలు ఆందోళన చెందుతున్నారు. వీఆర్‌వోలు ఒక్క భూపరిపాలన విధులు మాత్రమే చూడడం లేదని.. మొత్తం 54 రకాల విధుల్లో అదీ ఒకటని, తమను ఇతర శాఖలకు పంపితే మిగతా 53 విధులను ఎవరు నిర్వర్తిం చాలని ప్రశ్నిస్తున్నారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా, సీనియారిటీని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వీఆర్‌వోల సంఘం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు ఉత్తర్వులు జారీ అయ్యే వరకు జిల్లా కలెక్టర్లు ఇచ్చే సర్దుబాటు ఉత్తర్వులను తీసుకోవద్దని అంతర్గతంగా నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో జిల్లా వ్యాప్తంగా వీఆర్‌వోలు 615 మంది ఉన్నారు. అయితే సర్దుబాటు ఉత్తర్వులను వీఆర్‌వోలు తీసుకోలేదు. అయితే అధికారుల సమాచారం మేరకు అందరికీ ఉత్తర్వులను అందజేయడం జరిగిందని చెబుతున్నారు. కాగా విధుల్లో చేరేందుకు వీఆర్‌వోలు నిరాకరిస్తున్నారు. జీవోలో స్పష్టత లేదని చెబుతున్నారు. సర్వీసు, పదోన్నతుల్లో అన్యాయం జరుగుతుందని వాపోయారు. తమను రెవెన్యూశాఖలోనే కొనసాగించా లని కోరుతున్నారు. అప్పటివరకు పోరాటం చేస్తామని, ఆర్డర్లు తీసుకోబోమని స్పష్టం చేస్తున్నారు.

**పటేల్ వ్యవస్థ నుంచి...:** దశాబ్దాల చరిత్ర పటేల్, పట్వారీ వ్యవస్థను 1984లో నాటి సీఎం ఎన్టీఆర్ రద్దు చేశారు. వారి స్థానంలో విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (వీఏవో) వ్యవస్థను తెరపైకి తెచ్చారు. 2002లో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. పంచాయతీరాజ్, రెవెన్యూ ఇతర శాఖల నుంచి వచ్చిన వారికి పంచాయతీ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. అప్పట్లో వీరు రెవెన్యూ, పంచాయతీరాజ్ రెండు విధులు నిర్వర్తించారు. ఆరోపణలు రావడంతో 2007లో నాటి సీఎం వైఎస్ ఈ వ్యవ స్థను రద్దుచేసి,వీఆర్‌వో వ్యవస్థ తీసుకొచ్చారు. 2020 సె ప్టెంబర్‌లో వీఆర్‌వోవ్యవస్థను సీఎంకెసిఆర్ రద్దు చేశారు.

**వీఆర్‌వోల పేరు కనుమరుగు :** కొత్త రెవెన్యూ చట్టం ద్వారా 2020 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే.. రైతుల నుంచి వీఆర్‌వోలు పెద్ద ఎత్తున లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు అప్పట్లో వచ్చాయి. రెవెన్యూ రికార్డుల తారుమారుకు కూడా వీఆర్‌వోలే ప్రధాన బాధ్యులని తెలంగాణ ప్రభుత్వం భావించింది. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాలంటే వీఆర్‌వో వ్యవస్థ ఉండరాదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ వీఆర్‌వో వ్యవస్థను రద్దు చేశారు. అప్పట్నుంచి వీఆర్‌వోలు వారిని రెవెన్యూశాఖలోనే కొనసాగించా లని ప్రతిపాదనలు తెస్తున్నారు. ఈ వ్యవస్థ రద్దయి దాదాపు 22 నెలలవుతుంది. అప్పట్నుంచి జాబ్ చార్ట్ లేకుండానే కలెక్టరేట్, ఆర్డీవో,తహసీల్దార్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీఆర్‌వోలు విధులు నిర్వహిస్తూ వచ్చారు. చివరకు ప్రభు త్వంవారిని ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేయాలని నిర్ణయించింది.

**రెవెన్యూకు నో :** వీఆర్‌వోలను ఎక్కువగా నీటి పారుదల, పంచాయతీరాజ్, విద్య, వైద్యశాఖలకు కేటాయించారు. జిల్లాల్లో హెచ్‌వోడీల పరిధిలోకి వచ్చే విభాగాల్లోని ఖాళీల్లో వీఆర్‌వోలను సర్దుబాటు చేయలేదు. దేవాదాయ,ఎక్సైజ్, పన్నులు, రిజిస్ట్రేషన్ల శాఖలోకి కూడా వీరిని తీసుకునేందుకు అనుమతినిచ్చిన ఆర్థిక శాఖ భూ పరిపాలన విభాగం(రెవెన్యూశాఖ)లోకి తీసుకునేందుకు అనుమతించలేదు. వీఆర్‌వో వ్యవస్థ రద్దుతో రెవెన్యూలో పనిఒత్తిడి పెరుగుతుందని, పరిపాలన, ఎన్నికలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు, ధ్రువపత్రాల జారీ, సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలకు విఘాతం కలుగుతుందని రెవెన్యూ సంఘాలు పేర్కొంటున్నాయి. పరిపాలన సౌకర్యార్థం ప్రతి మండలానికి ఐదుగురు అదనపు సిబ్బందిని వెంటనే కేటాయించాలని రెవెన్యూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి..

# పాలేరులో వరస దొంగతనాలు

కూసుమంచి ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని నియోజకవర్గ కేంద్రమైన పాలేరు గ్రామంలో గత పదిరోజులుగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో గ్రామస్థులు భయపడుతున్నారు. గత వారం రోజుల క్రితం ఖమ్మం -సూర్యాపేట రహదారి పక్కన గల పెట్రోల్ బంక్ ఎదురుగా గల బెల్ట్‌షాపులో వారం రోజుల్లో వరుసగా రెండుసార్లు ఆదివారం, గురువారం దొంగతనం జరిగిందని, సుమారు 30వేల రూపాయల ఆస్థిని దొంగలు దొంగిలించినట్లు షాప్ యజమాని తన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిసారి దొంగతనం జరుగగానే సీసీ కెమెరా పుటేజ్‌తో పోలీసులకు ఫిర్యాదు చేశామని మరల దొంగతనం జరిగాక సీసీ పుటేజ్ ఇచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



కాగా మరల సోమవారం రాత్రి సమయంలో ఒక ఇంటి ముందు టైర్లలో గాలి లేకుండా పార్కింగ్ చేసిన కార్‌ను ఒక టాటాఏస్ ఆటోకు తాడుతో కట్టి లాక్కొని వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు బాధితులు తెలిపారు. సోమవారం నాడు పాలేరు రిజర్వాయర్ ప్రాంతంలో అక్కడ



నిర్మాణంలో ఉన్న ఒక మెడికల్ కాలేజ్ భవనం ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాన్ని దొంగలు దొంగిలించారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. పాలేరు గ్రామంలో 24 గంటలు పోలీస్ చెక్‌పోస్ట్ నడుస్తున్నా వరుస దొంగతనాలు జరగడం పట్ల పోలీసులు తలపట్టుకుంటున్నారు.

# వడ్డీ డబ్బులు ఇవ్వలేదని వృద్ధ దంపతుల గృహనిర్బంధం

**- మాజీ నక్సలైట్ అని బెదిరింపులు-పోలీసులను ఆశ్రయించిన దంపతులు**

తిరుమలాయపాలెం ప్రభాతవార్త

వడ్డీ డబ్బులు ఇవ్వలేదని వృద్ధ దంపతులను గృహ నిర్బంధం చేసి దౌర్జన్యానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని బీరోలు గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బీరోలు గ్రామానికి చెందిన బత్తిని శ్రీనివాస్, ఆయన భార్య రంగమ్మ 2018 సంవత్సరంలో వ్యాపారం నిమిత్తం మండల పరిధిలోని ఏలివారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డి వద్ద ఏడు లక్షల రూపాయలను అప్పుగా తీసుకున్నారు. ఈ క్రమంలో 2018లో మొదటి విడతలో వచ్చిన కరోనా వైరస్ వల్ల లాక్‌డౌన్‌లో వ్యాపారంలో నష్టం వచ్చి అప్పులు తీర్చలేని పరిస్థితిలో శ్రీనివాస్ ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని అమ్మి 2019 సంవత్సరంలో ఏడులక్షలకు ౧ 11లక్షల 40వేల రూపాయలను



నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డికి చెల్లించగా అప్పు తీసుకున్నప్పుడు రాయించుకున్న అగ్రిమెంట్ కాగితాన్ని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు. సోమవారం ఇంకా రెండులక్షల రూపాయలు ఇవ్వాలని పాతర్లపాడు గ్రామానికి చెందిన దళితులను తీసుకొచ్చి గృహనిర్బంధం చేశారు. ఈ క్రమంలో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన



మంగళవారం ఉదయం ఒక ఇరవై మంది వ్యక్తిగత మనుషుల్ని తీసుకొచ్చి ఇంటిముందు దౌర్జన్యానికి దిగారు. నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డి నేను మాజీ నక్సలైట్‌ను అని నానాదుర్భాషలాడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడు. శ్యామ్‌సుందర్‌రెడ్డితో మాకు ప్రాణహానీ ఉందని బాధితులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### ఇల్లెందులో భారీ వర్షం.. పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అతలాకుతలం అయిన జనానికి సాయంత్రం కురిసిన వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. ఉరుములు మెరుపులతో భారీగా గంటకు పైగా వర్షం కురియడంతో వరదలు పొంగి పొర్లాయి. ఇల్లెందు మండలం చల్లసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆంజనేయపురం గ్రామంలో ఎనిక రాములు (50) అనే రైతు పొలం పనుల్లో నిమగ్నమవ్వగా అదే సమయంలో భారీ వర్షంతో పాటు పిడుగులు పడటంతో పిడుగుపాటుకు గురై ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.

### గుండెపోటుతో కండక్టర్ మృతి

మధిర,ఆగస్టు 2, ప్రభాతవార్త :



గుండెపోటుకు గురై మధిర డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఎస్‌కె జానీ మంగళవారం మృతి చెందారు. ఈయన ఇల్లూరు గ్రామానికి చెందినవారు. ఈయన గత 15సంవత్సరాలుగా మధిర డిపో లో కండక్టర్‌గా పనిచేస్తూ అందరి మన్ననలను పొందినారు. ఈయన మృతికి సంతాపకంగా టీఎస్‌ఆర్టీసీ మధిర డిపో సిబ్బంది, ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ తీవ్ర సంతాపం తెలిపారు.

### టీ అమ్మి నిరసన తెలిపిన వీఆర్‌ఏలు



పెనుబల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

వీఆర్‌ఏల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీ అమ్మి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం హామి ఇచ్చిన తమ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. సుభాని, మీరా సాహెబ్, నాగవేణి, హుస్సేన్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థికి సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మారుమూల గ్రామమైన పాతజిన్నెలగూడెం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుకుని ఇటీవల ఎస్‌ఎస్‌సీ 2022లో 9.0 గ్రేడ్ పాయింట్స్‌తో ఉత్తీర్ణురాలైన శీలం శిరీష అనే విద్యార్థినిని చిన్ననల్లబెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మిడియం జయ, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, ఉపాధ్యాయులు ఎస్.రమేష్‌బాబు, ఎస్.రామకృష్ణలు మంగళవారం విద్యార్థినిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి రూ.10116ల నగదును బహుమతిగా అందించారు. మారుమూల గ్రామంలో విద్యాభ్యాసాన్ని అభ్యసించి విద్యలో రాణిస్తున్న శిరీషను సర్పంచ్ జయ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ అర్జున్, అంగన్‌వాడీ టీచర్, పలువురు గ్రామస్తులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధం

**-బాధిత కుటుంబాలకు టిఆర్‌ఎస్ పార్టీ వితరణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నడికుడి గ్రామపంచాయతీ డి.కొత్తగూడెం గ్రామానికి చెందిన కుంజా రామకృష్ణ, భద్రమ్మలకు చెందిన పూరిళ్ళు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబవించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, దుస్తులు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుదయ్యాయి.

## గడియారాలు పంపిణీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా టిఆర్‌ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండలం సోషల్‌మీడియా ఇంచార్జ్ మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శి తోట రమేష్ ఆధ్వర్యంలో దబ్బనూతుల గ్రామంలో ఆహ్వాన పత్రికలతో పాటు గోడగడియారాలను గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోందె శ్రీనివాస్, బాలరాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, రామారావు, కృష్ణ, నారాయణ, శ్రీను, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగళ్ళపల్లి లిఫ్ట్ మరమ్మత్తులు చేపట్టాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల గోదావరి వరదల కారణంగా ప్రగళ్లపల్లి లిఫ్ట్ పూర్తిగా నీట మునిగి అక్కడ ఉన్న మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులకు గురైందని, వెంటనే వాటికి మరమ్మత్తులు జరిపించేలా చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం జడ్పీటీసీ, ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఆయకట్టు చైర్మన్ తెల్లం సీతమ్మ కలెక్టర్ అనుదీప్ దృష్టికి తీసుకెళ్ళారు. మంగళవారం దుమ్ముగూడెం మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రగళపల్లి లిఫ్ట్ సమస్యను ఆయనకు విన్నవించారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ ప్రగళ్ళపల్లి లిఫ్ట్ మరమ్మత్తులను త్వరితగతిన చేసి రైతులకు సాగు నీరు అందేలా చర్యలు చేపడతామని ఆమెకు హామీ ఇచ్చారు.

## టిఆర్‌ఎస్ నిత్యావసరాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అగ్నిప్రమాదం బాధితులను టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె నత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు పరామర్శించి బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను, వంటసామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, నడికుడి సర్పంచ్ తెల్లం రామకృష్ణ, ఎంపీటీసీ సోడె తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాస్, జెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలు మానుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండలంలో టిఆర్‌ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొన్ని పార్టీల నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి దుయ్యబట్టారు. తూరుబాక గ్రామంలోని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీను గుర్తుతెలియని వారు చింపివేయడాన్ని ఆయన ఖండించారు. ఇటువంటి చిల్లర రాజకీయాల ద్వారా లబ్ధిపొందాలని చూడడం హాస్యాస్పదమని, చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకు ఉపయోగపడే రాజకీయాలు చేపట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బొల్లి వెంకటరావు, తూరుబాక గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా చందు, కుమ్మరికుంట్ల సూర్య, ఏడుకొండలు, పుట్టి వరం తదితరులు పాల్గొన్నారు.




## క్రిష్టియన్‌లకు ఇచ్చిన ఎస్సీ సర్టిఫికేట్‌లు రద్దు చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు జెట్టి వెంకటరాజు ఫిర్యాదు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మంగళవారం దుమ్ముగూడెం మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షుడు జెట్టి వెంకటరాజు కలెక్టర్‌ను కలిసి క్రిష్టియన్‌లకు ఎస్సీ సర్టిఫికేట్లు మంజూరు చేశారని, వెంటనే వాటిని రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు. ఇటీవల 200ల మంది క్రిష్టియన్‌లకు దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు ఎస్సీ సర్టిఫికేట్లు మంజూరు చేశారని, దీంతో నిజమైన దళితులకు అన్యాయం జరుగుతుందని, దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు జారీ చేసిన ఈ సర్టిఫికేట్లపై విచారణ జరిపించి రద్దు చేయాలని కోరారు. దీంతో కలెక్టర్ ఆ ఫిర్యాదును పరిశీలించాల్సిందిగా జేసీ వెంకటేశ్వర్లుకు అందించారు.

## గోదావరి వరదల్లో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థికసహాయం : జడ్పీటీసీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని గత కొన్ని రోజుల క్రితం గోదావరి వరదల్లో గల్లంతై మృతిచెందిన మేక వెంకటనర్సయ్య కుటుంబాన్ని మంగళవారం స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబాలతో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి ప్రభుత్వం తరుపున నష్టపరిహారం ఏమి వచ్చిన తమ దగ్గరుండి ఇప్పించే బాధ్యత తీసుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని, బూర్గంపహాడ్ మాజీ ఎంపీటీసీ సర్వేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యం, పుట్టి కుమారి, మైనార్టీ నాయకులు శబీర్‌పాషా, సాధిక్, వార్డు నెంబర్ షౌకత్, టిఆర్ఎస్ నాయకులు తోకల సతీష్, బాసిపోయిన గంగరాజుయాదవ్, మందా ప్రసాద్, బర్ల సత్యనారాయణ, కన్నెపెల్లి సతీష్, మేకా పున్నం, మరియు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఉపసర్పంచ్ ఆర్థిక సహాయం

సారపాక ప్రభాతవార్త ::

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మోతే పట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట సారపాక పంచాయతీలోని శ్రీరాంపురం, ఎస్టి కాలనీ, ఇరవెండి తదితర గ్రామాల్లో మంగళవారం సుమారు 200 కుటుంబాలకు ఏన్కూర్ మండలం ఆరికాయలపాడు గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు 20 క్వింటాల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం గ్రామాలలో నష్టపోయిన వరద బాధితుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, బూర్గంపహాడ్ సిపిఎమ్ పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ఏ.వీరన్, ఎన్‌జిఓ ఇస్సన్నపల్లి శ్రీనివాపరావు, ఆర్ఎమ్‌పి డాక్టర్ నాగార్జున, బృంద సభ్యులు గుడ్ల సందీప్, సిలివేరు రామారావు, పొరల దనేష్ పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్లతో మాట్లాడి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వర్షాకాలం వర్షాలు తీవ్రంగా ఉండటం వలన సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డపనియా లాంటి సీజనల్ వ్యాధులు రావడానికి అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు మండల కేంద్రంలో జనాలు జ్వరాల బారిన పడకుండా ఇంటింటికి వెళ్లి జాగ్రత్తలు చెప్పాలని, 24 గంటలు ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది రికుండా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రి వెనక భాగంలో వార్డులో ఉన్న వారిలోనే రోగులను సందర్శించి భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయి అని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. 24 గంటలు డాక్టర్లు మీకు అందుబాటులో ఉంటారని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని, మాజీ ఎంపిటిసి సర్వేశ్వరరావు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మండల నాయకులు షాబీర్ పాషా, సాదిక్, సౌకత్, తోకల సతీష్, గంగరాజు యాదవ్, బర్ల సత్యనారాయణ, కన్నేపల్లి సతీష్, మందా ప్రసాద్, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# సీఎం ప్రకటించిన ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలి -సీపీయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికసహాయం రూ.10వేలు వెంటనే చెల్లించాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం.రేణుక అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఉన్నతాధికారులు వరద ముంపు నష్టాన్ని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి అంచనా వేయాలని, పూర్తిగా నష్టపోయిన కుటుంబాలకు లక్షరూపాయల నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. భద్రాచలం కరకట్ట ఎత్తు పెంఇ పొడిగించాలని, పోలవరం అశంతో పాటు ఐదు పంచాయతీల సమస్య విషయంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుతనఆవలు రాజకీయ కోణంలో ఆలోచించకుండా ప్రజలు కోరిక మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, నాదెళ్ళ లీలావతి, కమిటీ సభ్యులు బి.కుసుమ, యు.జ్యోతి, నాగరాజు, జీవనజ్యోతి, ఎస్.రామకృష్ణ, కే.శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, లక్ష్మీకాంత్, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా మరణించిన ఉపాధ్యాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :



వెంకటాపురం మండలం వీరభద్రాపురం గ్రామంలో మంచర్ల జగదీష్ చెన్నూరు జడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఊ సోషల్‌టీచర్‌గా 2019లో జాయిన్ అయ్యారు. 2020లో వివాహం జరిగింది. 2021 ఎలక్షన్ డ్యూటీ చేసి వచ్చిన తరువాత కరోనా వలన మరణించాడు. అతడు సీపీఎస్ ఉద్యోగి కావడం వలన 20 నెలల సర్వీసు మాత్రమే ఉండుట వలన ప్రభుత్వం నుండి పెద్దగా ఏమీ రాలేదు. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా పిఆర్‌టీయూ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో 1 లక్ష 21వేలను ఏర్పాటు చేసి విశ్రాంతి ఉపాధ్యాయులు దొడ్డి తాతారావు సమక్షంలో పిఆర్‌టీయూ మాజీ జిల్ల అధ్యక్షులు ఎన్.కృష్ణమోహన్ చేతులమీదుగా భార్య అనితకు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత, విశ్రాంతి ఉపాధ్యాయులు వెంకటనర్సయ్య, కల్లూరి మండల పిఆర్‌టీయూ అధ్యక్షుడు పాకాల రమేష్, వానపల్లి సునీత, రాష్ట్ర బాధ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు, పఠాన్ రహీం, రాష్ట్ర నాయకులు ఉస్మాన్ అలీ, జిల్లా బాధ్యులు బోబోలు శ్రీనివాసరావు, మండల బాధ్యులు శ్రీనివాసరావు అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విఆర్‌వోలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో నియామకం

**-ఐటిడిప సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్ రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :

2020 సెప్టెంబర్ 19న జీవో నెంబర్ 20 ద్వారా తెలంగాణ ప్రభుత్వం విఆర్ఓ పోస్టులను రద్దుచేసి, 22 నెలల తర్వాత విఆర్ఓలను వివిధ ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేయాలనీ, ప్రభుత్వం 121 జీవో విడుదల చేసిందని, దానిలో భాగంగా జిల్లా కలెక్టర్ కొంతమంది విఆర్‌వోలను భద్రాచలం ఐటిడిఏలోని గిరిజన సంక్షేమ కార్యాలయానికి కేటాయించినందున వారికి వివిధ శాఖలలో నియమించుకోవడానికి కేటాయించినందున వారికి వివిధ శాఖలలో నియమించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట అధికారి(జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో విధులలో చేరడానికి వచ్చిన జూనియర్ అసిస్టెంట్ లను లాటనీ పద్ధతి ద్వారా సంబంధిత అధికారుల సమక్షంలో వారిని ఎంపిక చేసి జాయినింగ్ ఉత్తర్వులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎటువంటి అవకతవకలుకు తావు లేకుండా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారము అభ్యర్ధుల సమక్షంలో వారిచేతనే లాటరీ తీయించి వారు పని చేసే కార్యాలయాలకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. గిరిజన సంక్షేమ గురుకులం పాఠశాలలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13 మందికి ఖమ్మం జిల్లాకి 06 మందికి అలాగే డిఎం జిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి 16 మందికి డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ కార్యాలయానికి 9 మందికి పోస్టింగులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. వీఆర్వోలు జూనియర్ అసిస్టెంట్‌గా అప్ గ్రేడ్ అయి వారికి కేటాయించిన కార్యాలయాల్లో పోస్టింగ్ ఆర్డర్లు తీసుకొని వెంటనే జాయిన్ అయ్యేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి భీము, డిఎంబజిసిసి వాణి, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, గురుకులం సెల్‌ఏవో నరేందర్, మరియు వివిధ కార్యాలయాలకు కేటాయించబడిన జైనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి కీర్తి పతాక పింగళి వెంకయ్య



**మధిర, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
తెలుగు జాతి కీర్తి పతాకాన్ని ప్రపంచ నలుమూలలదాటిన వ్యక్తి పింగళి వెంకయ్య అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డా॥ వాసవి రామనాథ పేర్కొన్నారు. మంగళవారం ఆయన 146వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా॥ వాసిరెడ్డి మాట్లాడుతూ.... పింగళి వెంకయ్య 146వ జయంతిని ఢిల్లీలో భారత ప్రధాని నిర్వహించటం పింగళి వెంకయ్యకు నిజమైన గౌరవమని పేర్కొన్నారు. అకుంఠిత దీక్ష పట్టుదల కృషి ఫలితమే జాతీయ జెండా త్రివర్ణపతాక ఆవిర్భావం అన్నారు. ఈ సందర్భాన్ని ఆవిర్భావింపచేసిన ప్రధానిమోడీకి ధన్యవాదాలు తెలిపారు. కొద్ది రోజుల క్రితం భీమవరంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 30అడుగుల కాంశ్య విగ్రహాన్ని ప్రధానిఆవిష్కరించడం తెలుగు వారి త్యాగానికి కృషికి గుర్తింపు ఇచ్చిన రోజులు వాసిరెడ్డి పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మార్నేడు పుల్లారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంగాల రామకోటి మాధవరావు, వంకాయలపాటి వెంకట,నాగేశ్వరరావు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సిపిఎం సహాయం



**ఎర్రుపాలెం,ఆగస్టు 2, ప్రభాతవార్త :**
గత కొద్ది రోజుల క్రితం రాష్ట్రం మొత్తం తుఫాను కారణంగా వరదలతో ముంచెత్తగా భద్రాచలం నియోజకవర్గంలో గోదావరి వరదల వలన ముంపు ప్రాంతం మునిగిపోయి ప్రజలు పలు ఇబ్బందులు చెందుతున్న దశలో సీపీఎం మండలంలో వరద బాధితుల సహాయార్థం రూ. 4వేలు నిధిని వసూలు చేసినట్లు పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. వరధ బాధితుల సహాయ నిధికి సమఖరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లబోతుల హన్మంతరావు, సగురినత సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, గామాసు జోగయ్య, షేక్ లాల, నాగుల్‌మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, లగడపాటి అప్పారావు, సుబ్బారెడ్డి, కూడెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం ప్లాంటేషన్ పనులు పరిశీలన





**ఎర్రుపాలెం,ఆగస్టు 2, ప్రభాతవార్త :**
మండలంలో జరుగుతున్న హరితహారం ప్లాంటేషన్ మీనవోలు నుండి మధిర వైపు ఆర్‌అండ్‌బి రహదారిపై ఇరువైపులా మిగిలి ఉన్నఏవెన్యూ ప్లాంటేషన్ పనులు బనిగండ్లపాడు నుండి పెద్దగోపవరం ఆర్‌అండ్‌బి రోడ్డు ఏవెన్యూ ప్లాంటేషన్ పనులు పెగలపాడు, ఎర్రుపాలెం గ్రామ పంచాయితీలో జరుగుతున్న పల్లె ప్రకటి వనం ప్లాంటేషన్ పనులను, రాజుల దేవరపాడు, పెద్దగోపవరం గ్రామ పంచాయితీలో మునగ ప్లాంటేషన్ పనులను ఖమ్మం జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు మంగళవారంపరిశీలించారు. ఈ సందర్భంగా బనిగండ్లపాడు గ్రామంలో పీహెచ్‌సీ, జూనియర్ కాలేజ్‌లను పరిశీలించి భవనంల మరమ్మత్తుల కొరకు ఎస్టిమెంట్ తయారు చేయించి ప్రతిపాధనలు పంపవల్సిందిగా ఎంపీడీవోను ఆదేశించారు. పర్యటన పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించి హరితహారంలో టార్గెట్‌ల ప్రకారం పనులు పూర్తి చేయవల్సిందిగా ఆదేశించనైనది. వీరు వెంట ఏపీడీ సిహెచ్ శ్రీనివాస్, ఎంపీడీవో బి శ్రీనివాసరావు,ఏపీవో నాగరాజు, ఇన్‌చార్జ్ ఎంపీవో నాగేశ్వరరావు,ఈసీ విజయ,కార్యదర్శులు, ఎర్రుపాలెం, బనిగండ్లపాడు, తక్కెళ్ళపాడు సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జిల్లా క్షయ నివారణ అధికారి

**పినపాక,ఆగష్టు02,ప్రభాతవార్త.**
పినపాకలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం జిల్లా క్షయ నివారణ అధికారి శ్రీనివాసరావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని రికార్డులను,పరిసరాలను పరిశీలించారు.అనంతరం మండల వైద్యాధికారి శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా డే కార యక్రమంలో పాల్గొని ఆశాలకు క్షయవ్యాధిపై పలు సూచనలు చేశారు.మండలంలోని క్షయ వ్యాధి కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,క్షయ వ్యాధి బాధితుల వివరాలు నమోదుచేసి,ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ హరితహారంపై దృష్టి సారించాలి



**మధిర, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
మండలంలో హరితహారం మల్టీ లెవల్ రెవిన్యూ ప్లాంటేషన్లను తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి వింజం అప్పారావు ఆదేశించారు. మంగళవారం మధిర మండలంలో నిదానాపురం క్రాస్ రోడ్ నుండి మీనవోలు ఎన్ఎస్పి కాల్వ వరకు గల మల్టీ లెవల్ రెవిన్యూ ప్లాంటేషన్ పనులను ఆయన పరిశీలించి తగు సూచనలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో హరితహారం కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ చుంచు శ్రీనివాసరావు, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి హరి,టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ పాల్గొన్నారు.

## దెందుకూరులో ఆశాడే కార్యక్రమం



**మధిర, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
మండల పరిధిలోనిదెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా॥ శశిదర్ ఆద్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అన్ని హెల్త్ ప్రోగ్రాంల గురించి వర్క్ రివ్యూ, టార్గెట్ అచీవ్‌మెంట్‌లు అన్ని 100/100శాతం ఫలితం సాధించాలని సూచించారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై సంపూర్ణంగా ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాలు ఆరోగ్య పర్యవేక్షకులు ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పీహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు రెవెన్యూ ఉద్యోగుల సంఘీభావం

**మధిర, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్వోలు చేపడుతున్న సమ్మెకు మంగళవారం మధిర తహశీల్దార్ రాంబాబు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్,ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాంబాబు మాట్లాడుతూ.... వీఆర్ఏలసమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నేడు వీఆర్ఏల సమ్మెపై ఖమ్మం కలెక్టర్‌కు వినతులతో కూడిననివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.






## విద్యారంగ అభివృద్ధికి తొలిమెట్టు

**బోనకల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస అభ్యసన సామర్ధ్యాలు పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తల పెట్టిన తొలిమెట్టు శిక్షణ కేంద్రాన్ని యుటీఎఫ్ సందర్శించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే బదిలీలు, ప్రమోషన్లు, నియామకాలు చేపట్టాలని కోరారు. సకాలంలో పాఠశాలలకు పాఠ్యపుసనతకాలు, ఏకరూప దస్తులు అందించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 317 అప్పిల్స్ అన్నింటిని పరిష్కరించాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని కోరారు. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు అలవెన్స్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి ప్రీతం, ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, ఎంసీఆర్ చంద్రప్రసాద్,పి గోపాల్‌రావు, సర్దాబాయి, జల్లా కోటయ్య, కె రామకృష్ణ, వి మురళి, టీ లక్ష్మీ, నిర్మల, నసీమా సుల్తాన,నాగమణి పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మె

**బోనకల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవధిక సమ్మె మంగళవారంతో 9వరోజుకు చేరుకుంది. వీఆర్ఏలు వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. వంటావార్పుకు స్థానిక తహశీల్దార్ రావూరి రాధిక, కార్యాలయ సిబ్బంది సంఘీభావం తెలిపారు. మరణించిన వీఆర్ఏల స్థానంలో కారుణ్య నియామకం చేపట్టాలని, తమకు పే స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, యుడీసీ నాగలక్ష్మి, వీఆర్ఏ మండల అధ్యక్షులు ఎం సుధాకర్, కార్యదర్శి కిరణ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకట్, జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వీఆర్ఏలు రంజిత, జానకి,కోటేశ్వరి, నాగేంద్ర, నాగలక్ష్మి, లాజర్, విష్ణు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో ముమ్మరంగా డ్రైడే కార్యక్రమం





**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**
ముచ్చర్ల గ్రామ పంచాయితీలో నూతనంగా ఏర్పాటు చేసే పల్లె ప్రకృతివనం లో మార్కింగ్ పనులు మంగళవారం నిర్వహించారు.డ్రైడే లో గ్రామంలో నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్‌ను విడుదల చేశారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఏపీవో ఏ.శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, టీఏ భాస్కర్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగానికి సర్కారు పెద్దపీట

**మధిర, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
విద్యా రంగానికి టీఆర్ఎస్ సర్కారు పెద్దపీట వేసిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పేర్కొన్నారు. చిలుకూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన తరగతి గదులు, తాగునీరు వసతులు, పాఠశాల విద్యార్థుల హాజరు పట్టిక, హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పై విద్యార్థులతో మాట్లాడి ఆరాతీశారు. అలానే విద్యార్థులతో కలసి అక్కడే భోజనం చేశారు. చిలుకూరు గ్రామంలో ఒక్క విద్యార్ధి కూడా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళకుండా అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నందుకుఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, చావావేణు, తాళ్లూరి హరీష్‌బాబు, నిడమ నూరి జయమ్మ, సత్యం,శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ ప్రిలిమినరీ రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎస్పీ వినీత్**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు2 - ప్రభాతవార్త:*

పోలీస్ ప్రిలిమినరీ రాతపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం కేఎస్ఎం కళాశాలలో పరీక్షల సిబ్బందితో ఆయన సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల్లో 8152 మంది అభ్యర్థులు హాజరవుతారని అన్నారు. ఈ నెల 7వ తేదీన



ఆదివారం జరగనున్న ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రీజినల్ కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, ఈ రాత పరీక్షలకు నోడల్ ఆఫీసర్‌గా ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు వ్యవహరిస్తారని ఎస్పీ చెప్పారు. కొత్తగూడెంలోని 14 కేంద్రాల్లో 6108 మంది, భద్రాచలంలో ఏర్పాటు చేసిన 7 కేంద్రాల్లో 2044 మంది అభ్యర్థులు ఈ రాత పరీక్ష రాయనున్నారని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా కాశీ

*చంద్రుగొండ, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

తెలంగాణ వడ్డెర యువజన చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆధ్వర్యంలో మండల కమిటీని మంగళవారం నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా పేపర్ల దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ఎత్తారు గణేష్‌లు యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం చంద్రుగొండ మండల కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా కొంచం కాశీని నియమించి నియామక పత్రాన్ని అందించారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెరలకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని, వెనుకబడిన వడ్డెర కులస్తులకు ప్రభుత్వం చేయూతను అందించాలని కోరారు.

## పీఈటీ డిప్యుటేషన్ రద్దు

*జూలూరుపాడు, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పడమటి నర్సాపురం సమీపంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల పీఈటీ డిప్యుటేషన్‌ను రద్దు చేస్తున్నట్లు డీఈ రమాదేవి ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు హెచ్‌ఎం ఎం.రమేష్ ఈ విషయాన్ని వెల్లడించారు. 2021 రొంపేడు నుంచి డిప్యుటేషన్‌పై పాఠశాలకు వచ్చిన ఆమె ఇటీవల పాఠశాల విద్యార్థులు వైట్ డ్రెస్ వేసుకోలేదని 16 మందిని కొట్టిన సంఘటనపై సోమవారం ఏటీడీవో రూపాదేవి విచారణ జరిపారు. విచారణ నివేదిక ఆధారంగా డీడీ డిప్యుటేషన్‌ను రద్దు చేసి తిరిగి రొంపేడుకు పంపించినట్లు చెప్పారు.

## రెండవరోజు ప్రశాతంగా ఇంటర్ అడ్వాన్స్‌సప్లిమెంటరీ పరీక్షలు

జనగామ టౌన్, ఆగస్టు2, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ అడ్వాన్ సప్లిమెంటరీ పరీక్షలు రెండవరోజు మంగళవారం జనగామ జిల్లా వ్యాప్తంగా 12పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని డీఐఈవో బైరి శ్రీనివాస్‌తెలిపారు. ఉదయం ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలకు 1099మంది పరీక్ష రాయాల్సి ఉండగా 165మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 934మందివిద్యార్థులు హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం పరీక్షలలో208మందికి గాను 21మంది గైర్హాజరు కాగా 187మంది హాజరయ్యారన్నారు. ఉదయం పరీక్షలకు కన్వీనర్ బైరిశ్రీనివాస్, నర్మెట, జిల్లాకేంద్రంలోని పరీక్షాకేంద్రాలను సందర్శించగా, అదేవిధంగా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీధర్ల ధర్మేంద్ర, వి.లలిత జిల్లాకేంద్రంలోని పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం దేవరుప్పుల, గణపురం, జఫర్‌గడ్ పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు, అలాగే సిట్టింగ్‌సా క్వాడ్ బృందంపాలకుర్తి, కొడకండ్ల పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కపాడుకుంటాం

కొడకండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మొండ్రాయి గ్రామపార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం మండల అధ్యక్షులు ధరావత్‌సురేష్‌నాయక్ పాలకుర్తి యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్ మాట్లాడుతూ మొండ్రాయి టీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెరాసనాయకులు చిల్లరపనులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాబోయేది కాంగ్రెస్‌ప్రభుత్వమేనని, ప్రభుత్వం రాగానే అన్ని తిరిగి ఇస్తామని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జిల్లాప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్టీసెల్ నాయకులు మురళినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల నిర్లక్ష్యంతోనే అప్పుడే పుట్టిన శిశువు మృతి

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగష్టు 2 - ప్రభాతవార్త:*



రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిర్లక్ష్యం వల్లనే అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందిందని, వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీందాదా డిమాండ్ చేశారు. ఏరియాఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారస్వామిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. డ్యూటీలో ఉండి నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌ని, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖయ్యూం, సల్మాన్, రణదీర్, విజయ్, కాంత్, వెంకట్, ప్రేం తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు2, ప్రభాతవార్త:

హరితహారంలో భాగంగా స్థానిక ఆబ్కారీశాఖ వారి ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని పుట్టలమ్మ కుంట కట్టపై ఖర్జూరా మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటుచేశారు. మంగళవారం జరిగి ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ పాల్గొని మొక్కలునాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత, ఖర్జూర మొక్కలను అందిస్తుందన్నారు. ఈసందర్భంగా దాదాపు 500మొక్కలను నాటడం జరిగిందని వాటిని సంరక్షించాలని సురేష్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో ఈవో ఏదునూరి సత్యనరాయణ, సర్పంచ్‌వెంకటయ్య, ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ ఎండి.యాకూబ్, కానిస్టేబుల్ ఎండి.యాకూబ్‌పాషా, ఎం.సరస్వతి, డ్రైవర్ శ్రీనివాస్, గీతకార్మికులు పాల్గొన్నారు.

## నాగులపంచమి ప్రత్యేకపూజలు

జనగామ కల్చరల్, ఆగస్టు2, ప్రభాతవార్త:

శ్రావణమాసంలో వచ్చే శుద్ధ పంచమిని నాగుల పంచమిగా గరుడ పంచమిగా జరుపుకుంటారు. ఈసంవత్సరం నాగులపంచమి మంగళవారంతో కలిసి రావడంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీరాంనగర్ కాలనీలో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో నాలుగు దశాబ్దాల పూర్వపు పుట్ట ఉండటంతోమహిళలు అధికసంఖ్యలో పాల్గొని పుట్టలో పాలుపోసి నాగదేవతను ఆరాధించారు. దేవాలయంలో ఉన్నటువంటి సుబ్రహ్మణ్యస్వామి విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కందాడి వరలక్ష్మి, శైలజ, పాశం విమలరాణి, యెలసాని నాగమణి, శ్యామల, కుర్రెముల ఉమారాణి, ప్రసన్న, తూముకుంట్ల సరోజన, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు మండలాలను తెలంగాణలోకి విలీనం చేయాలి

**- పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం చొరవ చూపాలి**

**- సీపీఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగష్టు 2 - ప్రభాతవార్త:*




ముంపు బారి నుంచి ప్రజలను కొంతైనా రక్షించడం కోసం భద్రాచలాన్ని ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు పురుషోత్తపట్నం, గుండాల, ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెంలను తెలంగాణ రాష్ట్రంలోకి విలీనం చేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణలు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పోలవరం ముంపు వల్ల భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని 90 గ్రామాలు నీట మునిగాయని, కానీ అధికారులు ముందస్తు ఆలోచనతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని, ఇందుకు గాను కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 2007లోనే సీపీఎం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలని, డిజైన్ మార్చాలని సీపీఎం ఉద్యమం చేసిందని, ఆ నాడు పోలీస్ కాల్పులు జరిపారని, 89 మంది ఇప్పటికీ తమ కార్యకర్తలు కోర్టు చుట్టూ తిరుగుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంతో పాటు అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు ఈ ఉద్యమం తీసుకోవడం శుభ పరిణామం అని అన్నారు. నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్‌లు పాల్గొన్నారు.

## మాపై దయ చూపండి మహాప్రభో

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు ప్రజావాని కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ తలుగు అనీల్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 5వ వార్డులో మౌలిక వసతులు కరువైపోయాయని, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలం కానీ ఓపెన్ జిమ్ కానీ వాకింగ్ ట్రాక్ లాంటివి కానీ రోడ్లు, కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. దీనిపై సత్వరమే చర్యలు తీసుకొని ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు.



# కొత్తగూడెం ప్రధాన సెంటర్‌లో చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):* జిల్లాకేంద్రమైన కొత్తగూడెం ప్రధాన సెంటర్‌లో దివంగత మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. మంగళవారం పాత పాల్వంచలోని తన నివాసంలో ఖమ్మం, కొత్తగూడెం పట్టణాలకు చెందిన ప్రముఖులు ఎమ్మెల్యేను కలిసి విగ్రహ ప్రతిష్టకు సహకరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కాశయ్యతో తనకు ఉన్న సాన్నిహిత్యం, అభిమానం, ఆత్మీయతను దృష్టిలో ఉంచుకొని తప్పకుండా విగ్రహ ప్రతిష్ట చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, ఎంఏ రజాక్, వై.వెంకటేశ్వరరావు, వైవీ రావు, పురుషోత్తం, కేవీ రామారావు, సుబ్బారావు, రామారావు, లగడపాటి రమేష్‌లు పాల్గొన్నారు.

# పాల్వంచ వార్త



## రాచార్జీ ఫిట్ నమూనాను పరిశీలించిన జెడ్పీ సీఈవో

*జూలూరుపాడు, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):*



రీచార్జ్ పిట్ల నిర్మాణం చేపడుతున్న దృశ్యం

వర్షం నీరు వృదా కాకుండా భూగర్భజలాలు భూమిలోకి మళ్లించేందుకు రీచార్జి ఫిట్‌లు ఏర్పాటు చేసినట్లు, నీటి కొరత సమస్యను సమర్ధవంతంగా నివారించవచ్చని జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వాటర్ రీచార్జి ఫిట్ నిర్మాణ పనులను పరిశీలించారు. గృహావసరాలకు నీరు ఎంతో అవసరమైన సహజవనరన్నారు. బోరుబావులు అధికంగా వినియోగం వల్ల భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయన్నారు. భూగర్భజలాలను తిరిగి నింపడానికి రెయిన్ వాటర్ రన్ ఆఫ్ హార్వెస్టింగ్ పద్దతి ద్వారా నీటి కొరత సమస్యను అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యోత్సవం పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే

*పాల్వంచ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):*



ప్రముఖ ఇంజనీరన దివ్యాంగ శిఖరం అయిలూరి సత్యనారాయణరెడ్డి 60వ జయంతి సందర్భంగా ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం క్లబ్ వేదికగా నిర్వహించ తలపెట్టిన దివ్యోత్సవం పోస్టర్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. మంగళవారం పాత పాల్వంచలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ... సత్యనారాయణరెడ్డిజీవితాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, వైకల్యంతో జన్మించినా మొక్కవోని విశ్వాసంతో సివిల్ ఇంజనీర్‌గా తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. దివ్యోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ రజాక్, లగడపాటి రమేష్‌చంద్, టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, ఆగేశ్వరరావు, రమణయ్య, అబ్దుల్ నయీం, అజారుద్దీన్, అల్తాఫ్, బానోత్ వీరన్నలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):* సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదినం వేడుకలను మంగళవారం ఏరియా కార్యాలయంలో నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కుమారస్వామి, తొగరు రాజశేఖర్, చెరిపల్లి నాగరాజు, చిలక రాజయ్య, గౌస్, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం తదితరులు పాల్గొన్నారు.



## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

*పాల్వంచ రూరల్, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):* గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సేవాలాల్ సేన నాయకులు పిలుపునిచ్చారు. సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పోడు గిరిజన గోడు అనే నినాదంతో పదిరోజులుగా 15 జిల్లాల పర్యటనలు చేసి బాధితులను పరామర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో 9వ తేదీన ఛలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమయంలో ప్రేమ్‌చంద్ నాయక్, హుస్సేన్ నాయక్, బర్మావత్ హరినాయక్, బాదావత్ శ్రీను నాయక్, గుగులోత్ భద్రు నాయక్‌లు పాల్గొన్నారు.

## సేవాటాక్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 2, (ప్రభాతవార్త):* స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట తెలంగాణ సేవాటాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రమేష్ ఆధ్వర్యంలో నెలకొల్పిన సేవాటాక్సీ ఆల్‌డ్రైవర్స్ అసోసియేషన్ కారా ్యలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రమేష్ 15మంది డ్రైవర్లకు ఉచితంగా చేయించి ఐదు లక్షల బీమాసౌకర్యంకు సంబంధించిన బీమా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి సంపత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రడపాక రంజిత్‌కుమార్, స్టేట్ వర్కింగ్‌ప్రెసిడెంట్ నాగపూర్‌సంతోష్, జిల్లా ఆర్గనైజర్ కొయ్యడ రమేష్, ఘన్‌పూర్ అధ్యక్షుడు పులిశ్రీనివాస్, ఆటోయూనియన్ పట్టణ అధ్యక్షుడు రాజారపు జేపాల్, సంజీవ్, గోవింద్, ప్రవీణ్, నవీన్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్రకు తరలిన బీజేపీనాయకులు

*బచ్చన్నపేట, ఆగస్టు2, (ప్రభాతవార్త):*



మూడోవిడత ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభోత్సవానికి జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట నుంచి అధికసంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జిలు పాపారావు, వెంకటరమణ రావడం జరిగింది. బహిరంగసభకు వెళ్లే వాహనాలను బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేవీఎల్ఎన్.రెడ్డి, బేజాడి బీరప్ప, సద్దిసోమిరెడ్డి, బల్లశ్రీను, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఉమ్మెంతల మల్లారెడ్డి, శీలంకోటి రాజు, జూకంటి గణేష్, రాపాక రాజు, స్వామి, నీళ్ల రమేస్, మహేష్, చంద్రమౌళి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలు అమృతంతో సమానం: కౌన్సిలర్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):*



తల్లిపాల వారోత్స వాల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టిన బిడ్డకు గంటలోపే తాగించే ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని 11వ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వన్నందాస్ గడ్డ, చిట్టిరామవరం తండాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... బిడ్డకు తల్లిపాలే మొదటిటీకా అని జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుంచి తల్లిపాలు రక్షిస్తాయన్నారు. మన దేశంలో కేవలం 4 శాతం మాత్రమే పుట్టిన వెంటనే గంటలోపే పాలు తాగిస్తున్నారని, కానీ బంగ్లాదేశ్‌లో 92 శాతం తల్లిపాలు తాగిస్తున్నారన్నారు. బిడ్డకు తల్లిపాలు పడితే అటు బిడ్డ, ఇటు తల్లి అనేక వ్యాధుల నుంచి విముక్తులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీత, స్కూల్ హెచ్ఎం ఉష, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, తులసీభాయ్, రజిత, హెల్పర్లు మీనా, మౌనిక, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో సాబీర్‌పాషాకు సన్మానం

*పాల్వంచ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):* రెండోసారి సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్‌కే సాబీర్‌పాషాను సీపీఐ పాల్వంచ పట్టణ సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో అడుసుమల్లి సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, గుండాల నాగరాజు, విశ్వేశ్వరరావు, వేముల వెంకటేశ్వర్లు, ఉపేంద్రాచారీలు పాల్గొన్నారు.



సాబీర్‌పాషాను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

# హాస్టల్‌లో ఉండనంటూ భవనంపై నుంచి దూకిన విద్యార్థిని

**- ప్రాణాలతో బయటపడ్డ వైనం**



చికిత్స పొందుతున్న విద్యార్థిని

*చండ్రుగొండ, ఆగస్టు 2 - (ప్రభాతవార్త):* చండ్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఆరో తరగతి చదువుతున్న తుంగారం గ్రామానికి చెందిన పప్పుల ప్రమీల అనే విద్యార్థిని మంగళవారం ఉదయం హాస్టల్ రెండవ అంతస్తుపై నుంచి కిందికి దూకింది. దీంతో అక్కడే ఉన్న సిబ్బంది చూసి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న డాక్టర్లు పై నుంచి కిందకు దూకడం వల్లనే కాలు విరిగినట్లు తెలిపారు. కాలు కట్టేసినట్లు తెలిపారు. ఆ పాపకి ప్రాణాపాయం ఏమీ లేదన్నారు. ఈ విషయంపై స్పెషల్ ఆఫీసర్‌ని వివరణ కోరగా... పప్పుల ప్రమీల అనే విద్యార్థిని ఆరవ తరగతి చదువు కోసం గత నెల రోజుల క్రితమే హాస్టల్‌లో చేరిందన్నారు. తల్లిదండ్రులు వద్దకు వెళ్తానంటూ తెలపడంతో తమ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాను. వారు వచ్చేంతవరకు కూడా ఆగకుండా మంగళవారం ఉదయం ఏడున్నర గంటల సమయంలో హాస్టల్ పై నుంచి కిందకు దూకింది. కింద ప్రదేశంలో వాటర్ బోర్‌గా ఉండటంతో కాలు మాత్రమే విరిగిందని, ఎలాంటి ప్రాణాపాయం లేదని అన్నారు. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపామని చెప్పారు.

# 'ఆసరా'..ఆలస్యం !



## సకాలంలో అందని పింఛన్

## ప్రతి నెలా ఇదే పరిస్థితి

## నిధుల విడుదలలో తీవ్ర జాప్యం

## నిరీక్షణలో లబ్దిదారులు

కరకగూడెం,ప్రభాతవార్త: ఏఅధారం లేనివారికి సకాలంలో దక్కాల్సిన ఆసరా ఆలస్యమవుతోంది. ఒకటికాదు, రెండుకాదు ప్రతి నెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని పింఛన్‌దారులు ఆవేధన చెందుతున్నారు. గతంలోనూ వరుసగా మూడు నాలుగు నెలలపాటు లబ్ది దారులు పింఛన్ సొమ్ముకు నోచుకోని పరిస్థితులు ఉన్నాయి, ఒక నిర్ధిష్ట సమయమంటూ లేక పోవడంతో పింఛన్‌దారలు అయోమయంలో పడ్డారు. ఎప్పుడిస్తారో తెలియని సంకటస్థితిలో చిక్కుకున్నారు. జూన్ సంబందించిన పింఛన్ సొమ్ము ఇంకా అందలేదు. నిధులు విడుదల కావడానికి ఇంకా ఎన్నిరోజులు పడుతుందో అధికారులు కూడా చెప్పలేక పోతున్నారు. ప్రధానంగా వృద్దులు, వితంతువులు, వంటరి మహిళలు కేవలం పింఛన్ సొమ్ముపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇంతటి కీలకమైన పింఛన్ సొమ్ము సకాలంలో అందితేనే వారు తమ అవసరాలు తీర్చుకుంటారు. ఇది జరగక పోవడంతో అప్పు తెచ్చుకొని పూట గడిపే దుస్థితి నెలకొంది.

**నిర్లక్ష్యం తగదు**

**చందా వెంకటరత్తమ్మ ఎస్‌బి పల్లి**

ఆసరా పింఛన్లు అంద జేయడంలో నిర్లక్ష్యం తగదు ప్రతీ సారి ఇదే పరిస్థితి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అడిగితే పటించుకునే వారు లేరు. సకాలంలో ఇస్తే మా అవసరాలు తీర్చు కుంటాం లేకుంటే అప్పు చేయక తప్పం లేదు. ప్రభుత్వ స్పదించి జూన్, జూలై రెండునెలల పింఛన్‌ను వెంటనే ఖాతాలోజమ చేయాలి

**ఎప్పుడూ ఆలస్యమే**

**కొమరం బాలయ్య వీపురం**

సర్కారు పింఛన్ల సొమ్ము పెంచింది కానీ మాకు తృప్తి లేకుండా చేస్తుంది. గతంలో పించన్ సొమ్ముకు ఎన్నడు ఆలస్యం కాలేదు, ఇప్పుడు సొమ్ము పెంచినా అవసరానికి మాత్రం ఇవ్వడం లేదు. వయసు పైబడ్డాక పిల్లలను అడగాలంటే ఇబ్బంది పడుతున్నాం పింఛనైనా వస్తుందని అనుకుంటే అదీలేదు డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలవదు

**అప్పు చేయాల్సి వస్తుంది**

ప్రతి నెల సకాలంలో ఇవ్వక పోవడం వల్ల అవసరాల నిమిత్తం అప్పు చేస్తున్నాం రూ 2 వేలకోసం కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నాం ఆసుపత్రికి పోదామంటే నాదగ్గర చిల్లిగవ్వకూడ లేదు ఎవరి నైనా అడుగుదామంటే ఎవరిస్తరు బిడ్డా ప్రభుత్వం లేటు చేయకుండా పింఛన్లు ఇస్తే మాలాంటి ముసలోల్లకు ఇబ్బంది ఉండదు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## - కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 2 - ప్రభాతవార్త: కలెక్టరేట్, అధికారుల నివాస గృహాలతో పాటు చిన్న చిన్న పనులు మినహా అన్ని పనులు పూర్తయ్యాయని కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారలు నివాస సముదాయాలను ఆయన పరిశీలించారు. కార్యాలయం ప్రాంగణం, అధికారుల నివాస సముదాయపు ప్రాంగణాల్లో మొక్కలు నాటే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యాలయాలకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, కార్యాలయ ప్రాంగణంలో హెలీక్యాప్టర్ ల్యాండింగ్ కోసం హెలీప్యాడ్ ఏర్పాటు చేయాలన్నారు. రవాణా మంత్రి చొరవతో నిధులు సత్వర మంజూరు వల్ల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ భీమ్లా, ఉద్యాన అధికారి మరియన్న, పాల్వంచ కమిషనర్ శ్రీకాంత్, విద్యుత్ డీఈ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన దొంగల ముఠా

## -సుమారు ll కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నట్లు తెలిపిన ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : కొన్ని నెలలుగా జిల్లాలో, భద్రాచలం పట్టణంలో వరుస దొంగతనాలు చేస్తున్న ఆరుగురు అంతర్, జిల్లా దొంగలను భద్రాచలం పోలీసులు అరెస్టు చేశారు. భద్రాచలం ఏఎస్పీ రోహిత్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి .. భద్రాచలం పట్టణం, జిల్లాలో కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు వాటిపై సమగ్ర విచారణ నిర్వహించి సోమవారం నాడు భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా భద్రాచలం ప్రాంతానికి చెందిన కోడి శేఖర్ అలియాస్ జంపన్న, షేక్ ధారుఖ్‌బాబా అలియాస్ చోటు, దుమ్ముగూడెంకు చెందిన పూజారి సూర్యప్రకాష్ అలియాస్ పండు, బుట్టాయిగూడెంకు చెందిన వాసం మనోహర్ అలియాస్ మనో, తుమ్మలగూడెంకు చెందిన సోయం నవీన్, సారపాకకు చెందిన వాంకుడోత్ సాయికుమార్ అలియాస్ సాయిలు దొంగలించిన వస్తువులను మరియు బంగారాన్ని, వెండిని కొత్తగూడెంలో అమ్మడానికి వెళ్తుండగా నమ్మదగిన సమాచారంతో పోలీసులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 100 గ్రాముల బంగారాన్ని, 630 గ్రాముల వెండిని, ఒక టివిఎస్ మోటార్ సైకిల్, ఒక యాపిల్ ఐ ఫోన్‌ను వారి వ్దద నుండి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వివరాలలోకి వెళితే .. వీరందరూ మద్యానికి బానిసై చెండు తిరుగుళ్ళకు, జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయడం అలవరుచుకున్నారని, ఎవ్వరూ లేని ఇళ్ళను ఎంచుకుని దగ్గరలో ఉన్న గడ్డపారలతో తాళాలు పగులకొట్టి లేదా తలుపులకు నిప్పు పెట్టి లోపలికి ప్రవేశించి ఉన్న బంగారము, వెండి, ఫోన్‌లు, మోటారు సైకిళ్ళు, ఇతర వస్తువులను దొంగిలిస్తారని, వీళ్ళు భద్రాచలం పట్టణంల, బూర్గంపహాడ్, పాల్వంచ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 11 దొంగతనాల కేసులలో నిందితులుగా ఉన్నన్లు విచారణలో తేలిందని వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. నిందితులను చాక చక్యంగా పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్‌లు సూర్యారావు, శంకర్, కానిసే ట బుళ్ళు లక్ష్మణ్, శంకర్, హోంగార్డ్ ఓదేలు, భద్రాచలం పట్టణ పోలీసు సిబ్బంది, ఫింగర ప్రింట్ మరియు ఐటీ కోర్ విభాగాలను భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అభినందించారు. సమావేశంలో భద్రాచలం పట్టణ ఇన్స్ పెక్టర్ నాగరాజు, పట్టణ ఎస్సై శివరామకృష్ణ పాల్గొన్నారు.



# నేటి నుంచి ప్రారంభం కానున్న దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

## - 7వ తేదీన ప్రతిష్ట కార్యక్రమం

## - ఏర్పాట్లు సిద్ధం చేసిన భక్తబృందం

చంద్రుగొండ, ఆగస్టు 2 - ప్రభాతవార్త: మండల కేంద్రమైన చంద్రుగొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు దేవాలయాలను విగ్రహ ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం నుంచి ఆదివారం ఈ నెల 7వ తేదీ వరకు కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలు స్థానిక వేద పండితులు విప్పర్ల వెంకటరామ కృష్ణమూర్తి అధ్యక్షతన భక్తబృందం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ధ్వజస్తంభాలు దేవాలయం వద్దకు చేరుకున్నాయి. ప్రతిష్ట కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. అదే విధంగా నూతనంగా నిర్మించిన పరివార దేవత సహితి శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల యంత్ర విగ్రహ ప్రతిష్ట, శ్రీ భక్తాంజనేయ స్వామి వార్ల ధ్వజస్తంభం



జీర్ణధారణ నూతన శిలా ప్రతిష్ట, శ్రీ విశ్వనాథ లింగేశ్వర స్వామి వార్ల యంత్ర శివలిగ ప్రతిష్ట, శ్రీశ్రీశ్రీ షిరిడీ సాయినాధుని యంత్ర విగ్రహ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలం కరించారు. దీంతోపాటు గ్రామంలో జరుగుతున్న నూతన దేవాలయాలతో పాటు పలు ప్రతిష్ట కార్యక్రమాలకు గ్రామంలోనే ఆడబిడ్డలందరూ వివిధ రాష్ట్రాల దేశాల నుంచి చంద్రుగొండ చేరుకుంటున్నారు. వచ్చిన ఆడబిడ్డలకు నూతన వస్త్రాలు పెట్టేందుకు తమ తల్లిదండ్రులు నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తున్న తీరును చూస్తే గ్రామంలో పండుగ వాతావరణం కనపడుతుంది. ఆదివారం ఉదయం 9.36 గంటలకు జరిగే అన్ని యంత్ర దేవాలయ విగ్రహ ధ్వజస్తంభం ప్రతిష్టలు ఒకే ముహుర్తానికి చేసేందుకు వేద పండితులు అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎలాంటి అపశృతి జరగకుండా ఉండేందుకు పోలీసులు టైట్ బందోబస్తు నిర్వహించనున్నారు. ఆదివారం జరిగే ప్రతిష్ట కార్యక్రమాలకు వివిధ గ్రామాల నుంచి రాష్ట్రాల నుంచి వస్తున్న భక్తులు తమ వాహనాలను గుడి వద్దకు తీసుకురాకుండా భక్తులు తిరిగేందుకు వాహనదారులు గుడి రోడ్ల వెంట వాహనాలు పార్కింగ్ చేయకుండా చంద్రుగొండ హైస్కూల్ ఆవరణలో పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలి

## -మినీగురుకులంలో పనిచేస్తున్న సిబ్బందిని రెన్యూవల్ చేయాలి

## -తెలంగాణ గిరిజన సంక్షేమ అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్ రెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త : గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వెంటనే టెస్ట్ బుక్స్, నోటుపుస్తకాలు సకాలంలో అందించి వారి యొక్క విద్యా బోధన సక్రమంగా జరిగేలా ప్రిన్సిపాల్‌లకు తెలంగాణ గిరిజన సంక్షేమ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని గురుకుల ఆర్సి వోలు, ప్రిన్సిపాల్‌లతో కళాశాలల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ కళాశాల, పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు నడుస్తున్నందున విద్యార్థిని, విద్యార్థులకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందరికీ అందేలా



చూడాలని, అదే విధంగా కళాశాల, పాఠశాలల్లో అన్ని రకాల వసతి సౌకర్యాలు అన్ని సక్రమంగా అలాగే ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్స్ ఎంతవరకు పూర్తి చేశారని ఇంకా చేయవలసింది ఎంత ఉంది, ప్రస్తుతం విద్యార్థిని, విద్యార్థులకు యూనిట్ టెస్ట్ లు నిర్వహించి వారి యొక్క మేధాశక్తిని పరిశీలించి, విద్యాబోధన సక్రమంగా చేయాలన్నారు. అదేవిధంగా పార్ట్ టైం టీచర్ల కొరకు ప్రెస్ నోట్ ఇచ్చి ఖాళీ ఉన్న చోట్ల అర్హులైన వారిని నియమించాలని, ప్రస్తుతం మినీ గురుకులంలో పనిచేయుచున్న సిబ్బందిని రెన్యువల్ చేయాలని, సంబంధిత ఆర్సి ఓ మరియు ప్రిన్సిపాల్‌లకు సూచించారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు రవాణా మరియు వసతి కల్పించి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా గురుకులం కళాశాలలో, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చి వారి యొక్క విద్యా బోధనకు ఎటువంటి ఆటంకం లేకుండా సంబంధిత ప్రిన్సిపాల్‌లు స్థానికంగా ఉండి చూసుకోవాలని ఆర్‌సిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు సంబంధిత ప్రిన్సిపాల్‌లకు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నడుస్తున్న గురుకుల కళాశాల, పాఠశాలల్లో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు ప్రక్రియ సక్రమంగా నడుస్తున్నదని ప్రస్తుతం పాఠశాలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మొదటి యూనిట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించమని తమరు సూచనలు మేరకు పార్ట్ టైం టీచర్ల కొరకు ప్రకటన ఇచ్చి భర్తీ చేయడానికి ప్రణాళాకలు రూపొందించుకున్నామని, అలాగే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 367 మందికి బదులు 343 మంది పరీక్షలు రాస్తున్నారని వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, మినీ గురుకులంలో పనిచేస్తున్న స్టాఫ్‌ను రెన్యువల్ చేస్తున్నామని ఇన్చార్జి ఆర్‌సిఓ డేవిడ్ రాజ్ అడిషనల్ సెక్రెటరీకు వివరించారు. గురుకులం సెల్‌ఏవో నరేందర్ మరియు సిబ్బంది చంటి తదితరులు పాల్గొన్నారు.




## చిమ్మపూడి గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కార్పొరేషన్ ఆగస్టు 2 ప్రభాతవార్త



రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో ఉన్న విశ్వనాథాచారి, వజ్రమ్మల గ్రంథాలయానికి ఖమ్మం నగర కమ్మ సంఘం వారు పోటీ పరీక్షలకు అవసరం అయిన 25వేల రూపాయల విలువైన పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు వల్లభనేని రామారావు, నెల్లూరి చంద్రయ్య, సిరిపురం సుదర్శన్, పైడిపల్లి సత్యం, బత్తుల మురళి, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గొర్రెపాటి శ్రీనివాసరావు, ప్రొద్దుటూరు కోటిరెడ్డి, ప్రొద్దుటూరు వెంకటరెడ్డి, అల్లు పెద్దరెడ్డి, దొంతు సత్యనారాయణ, దేశగాని నర్సయ్య, లైబ్రరీ అధ్యక్షులు కోటేరు నాగిరెడ్డి, ఛైర్మన్ ఎల్.ఐ.సి. వెంకటరెడ్డి, యాకూబ్ పాల్గొన్నారు. పుస్తకాల వితరణ చేసినందులకు సంఘం సభ్యులకు గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఇటికాల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 41వ డివిజన్‌లో డ్రైడే కార్యక్రమం

కార్పొరేషన్ ఆగస్టు 2 ప్రభాతవార్త



ఖమ్మం కార్పొరేషన్ 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఆదేశాల మేరకు డ్రైడే కార్యక్రమంలో భాగంగా డివిజన్ నందు డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, విషజ్వరాలు సోకకుండా చూడాలని, వారి ఇళ్లల్లో వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని, కూలర్లలో టైర్లలో పూల కుండీలలో బావుల్లో నీళ్లు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డివిజన్ ప్రజలకు సూచించటం జరిగింది. కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ వసుంధర, నగర దీపిక మల్లిక, అంగన్‌వాడీ టీచర్స్ రాధిక, స్వప్న, డివిజన్ జవాన్ సంపత్, డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్య దర్శులు వెంకటేశ్వర్లు(చిన్ని), నవీన్‌కుమార్, అప్పారావు, రెహానా, మున్సిపల్ శానిటరీ సిబ్బంది, డివిజన్ అంగన్‌వాడీ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన హజ్‌యాత్ర..

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 2

తెలంగాణ రాష్ట్రం నుండి 374 మంది హజ్ యాత్రికులకు ఘనస్వాగతం లభించింది.. పవిత్ర హజ్ యాత్ర కోసం తెలంగాణ రాష్ట్రం నుండి వెళ్లిన యాత్రికులు మదీనా నుండి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హజ్ కమిటీ ఛైర్మన్ ఎండి సలీం, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయిద్ ఇర్ఫాన్‌ఉల్‌హక్, హజ్ బోర్డ్ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ మక్బూల్, కమిటీ స్టాఫ్‌లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజ్‌యాత్రకు వెళ్లిన యాత్రికులు మక్కా యాత్ర సందర్శన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించిందని, తెలంగాణ హజ్ కమిటీ దేశంలోనే అత్యుత్తమ సేవలు అందించిందని, ఇంతటి గొప్ప సౌకర్యాలు కల్పించిన సీఎం కేసీఆర్‌కు, ప్రభుత్వానికి హజ్ కమిటీకి హాజీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మన ఊరు - మన బడి పనుల పురోగతి పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 2



ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు గ్రామ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో మన ఊరు-మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేస్తూ సౌకర్యాలు ఎలావున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరిగోడ, కిచెన్‌షెడ్, రూఫ్ స్లాబ్ సరిచేయడం చిన్న చిన్న మరమ్మతులు, ఫ్లోరింగ్, విద్యుత్, త్రాగునీటికి సంబంధించిన పనుల పురోగతిని తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి గ్రుడ్ల పరిమాణం, బరువు పరిశీలించారు. పిల్లలకు అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. టెలివిజన్ ఉపయోగంలో లేకపోవడం గమనించి ఎందుకు వాడడం లేదని అడగగా పనిచేయడం లేదని సమాధానం రాగా కలెక్టర్ రిమోట్‌తో టివిని పరిశీలించి సెట్టింగ్ చేసి చూపించారు. టివిని ఏ విధంగా వాడాలో చూపించారు. ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు ముందుగా ఏర్పాటు చేయాలని, పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. డైనింగ్‌హాల్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. కాంపౌండ్‌వాల్ నిర్మాణ పురోగతిని చూశారు. ఆగస్టు 15 లోగా కాంపౌండ్‌వాల్ నిర్మాణం పూర్తిచేయాలన్నారు. విద్యుత్, ఫ్లోరింగ్, ప్యాచ్‌వర్క్ పనులు వేగవంతం చేయాలన్నారు. పనుల పురోగతికి సంబంధించిన ఫొటోలను పూర్తికాక ముందు, పూర్తిఅయిన తర్వాత ఫొటోలు పోస్ట్ చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, మున్సిపల్ ఇ.ఇ. కృష్ణలాల్, డి.ఈ. స్వరూపారాణి, ఏఈ నవ్యజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి శేషుకుమార్ సేవలు మరువలేనివి

## శేషుకుమార్ పేరుతో త్వరలో ట్రస్టు ఏర్పాటు

## ప్రైవేటు విద్యాసంస్థల ఘన నివాళి

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 2



ఉమ్మడి ఖమ్మంజిల్లాలో విద్యారంగాన్ని పటిష్టపరిచేందుకు సూరపనేని శేషుకుమార్ చేసిన సేవలు మరువలేనివని ఆయన చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని ఖమ్మం జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం పేర్కొన్నారు. బల్లేపల్లిలోని నిర్మల స్కూల్ అధినేత సూరపునేని శేషుకుమార్ అకాలమరణం చెందడంతో ఆయనను స్మరించుకుంటూ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం ఖమ్మంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాలలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేషుకుమార్ మృతికి నివాళిగా చిత్రపటానికి పూలమాలలు వేసి రెండునిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రైవేటు విద్యాసంస్థల రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాసరావు, న్యూవిజన్ విద్యాసంస్థల అధినేత సి.హెచ్.జి.కె.ప్రసాద్, రిజోనెన్స్ విద్యాసంస్థల అధినేత శ్రీధర్, అసోసియేషన్ అధ్యక్షుడు రామచందర్‌రావు, సాంబశివరెడ్డి, వీరారెడ్డి, ఎక్సలెంట్ శేషగిరితో పాటు పలువురు వక్తలు ప్రసంగించారు. శేషుకుమార్‌తో వారికున్న అనుబంధాన్ని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు త్వరలో శేషుకుమార్ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఏర్పాటులో శేషుకుమార్ చేసిన సేవలను, విద్యారంగాన్ని పటిష్టపరచటంలో ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేసేందుకు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలను అందించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల, కళాశాలల నిర్వాహకులు రవిమారుత్, వై.వెంకటేశ్వర్లు, ఐ.వి.రమణ, వీరారెడ్డి, ఆర్.ఆర్.ప్రసాద్, రాంచందర్, కాంతారావు, శశిధర్, రమణ, మతీన్, చంద్రశేఖర్, అప్పారావు, కేసా వీరన్న, సతీష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పువ్వాడ వారి పెళ్లి పత్రిక

కార్పొరేషన్ ఆగస్టు 2 ప్రభాతవార్త

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తనయుడు డాక్టర్ నవీన్‌రాజ్ వివాహం సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ అన్ని డివిజన్ల వారీగా ఇంటింటికి పువ్వాడ వారి పెళ్లిపత్రిక, గోడగడియారాలను మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 37, 42, 10, 11, 39 డివిజన్లలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. 42వ డివిజన్ బి.కె.బజార్ హనుమాన్‌గుడిలో, 37వ డివిజన్లో, ముత్యాలమ్మగుడి, 11వ డివిజన్ మైసమ్మ గుడి, 39వ డివిజన్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఉపమేయర్ ఫాతిమా జోహారముక్తార్, స్థానిక కార్పొరేటర్లు సరిపూడి రమాదేవి, సతీష్, పాకాలపాటి విజయనిర్మల, శేషగిరి, మదూరి ప్రసాద్, మంత్రి పి.ఏ. చిరుమామిళ్ల రవికిరణ్, చావా నారాయణరావు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చీపురుతో రోడ్లు ఊడ్చి వీఆర్ఏల నిరసన

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 2

ఖమ్మం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఖమ్మం అర్బన్, రూరల్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు బుధవారం రోడ్లు ఊడ్చి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. పనిభారం ఎక్కువ, జీతాలు తక్కువ అంటూ నినాదాలు చేస్తూ ఫిబ్రవరి 20 2017, ప్రగతిభవన్‌లో హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 9 2020న అసెంబ్లీ సాక్షిగా రెండోసారి ఆమె ఇవ్వడం జరిగింది. మార్చి 2022న మూడోసారి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన వీఆర్ఏలు అందరూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు, ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కారుమంచి శ్రీనివాసరావు, వీఆర్ఏల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చల్ల లింగరాజు, మండల అధ్యక్షుడు షేక్ చాంద్‌మియా, జనరల్ సెక్రటరీ కనకం వీరయ్య, ఉపాధ్యక్షులు రామారావు తదితరులు పాల్గొన్నారు.






## నల్లబ్యాడ్జీలతో న్యాయవాదుల నిరసన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:*




వరంగల్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది ఎం.మల్లారెడ్డి దారుణ హత్యను మణుగూరు బార్ అసోసియేసన్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం మణుగూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ హాలులో మల్లారెడ్డి మృతిపట్ల మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు కుర్మా విజయారావు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని, ఈ చర్యలను అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వెంటనే న్యాయవాదుల ప్రొటెక్షన్‌యాక్ట్ అమలులోకి తీసుకువచ్చి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు శైలజ, రామ్మోహన్‌రావు, బద్దం శ్రీనివాసరెడ్డి, అశోక్, ఎం.శ్రీనివాస్, సంధ్య, పోశం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు బిల్డర్స్ అసోసియేషన్ నిత్యావసరాలు పంపిణీ

*అశ్వాపురం,ఆగష్టు02,ప్రభాతవార్త.*




గోదావరి వరదలకు ముంపుకు గురైన బట్టీలగుంప గ్రామంలోని 120కుటుంబాలకు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ కమిటి(క్రెడాయి)ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి,తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టా సత్యనారయణ, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ వై సాంబశివరావు,కోశాధికారి పల్లపోతు ప్రేమ్‌సాయి, సభ్యులు పంచప్రియా, రామకృష్ణ,శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు,స్థానికులు కుంజా శ్రీను,ఆశావర్కర్ రమాదేవి, బత్తుల శ్రీనివాసరావు,వెంకట్,శివకామేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

*అశ్వాపురం,ఆగష్టు02,ప్రభాతవార్త.*

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను మంగళవారం మల్లెలమడుగు పంచాయితీలో సర్పంచ్ కోడి కృష్ణవేణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బూర్గంపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీఓ సీతారాములు తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలకు,బాలింతలకు వివరించారు సూపర్‌వైజర్ జగదాంబ,అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి అరుణ,గద్దల నాగమణి,బి సాహితి,రావమ్మ,దీప్తి,బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతన పెరుగుదలను వర్తింపజేయాలి

### - మంత్రి మల్లారెడ్డికి ఇఫ్టూ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి వేతన పెరుగుదలను వర్తింపజేయాలని జీవో నెంబర్ 22 గెజిట్ ప్రకటించాలని కోరుతూ మణుగూరు ఏరియా ఇఫ్టూ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లో రాష్ట్ర కార్మికశాఖా మంత్రి సీహెచ్.మల్లారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.రాసుద్దీన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సంయుక్త



కార్యదర్శి గడ్డం అనురాధ, గోదావరిలోయ బొగ్గుగని కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ.నాసర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:*



మణుగూరు లారీఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నూతన అధ్యక్షులు బీవీ.రవి, ప్రధాన కార్యదర్శి సరెడ్డి రాఘవరెడ్డి, కోశాధికారి భాగం యేసుబాబులతో పాటు మరో పది మంది బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఎడ్ల శ్రీనివాస్, తూపూడి శ్రీను, ఉడతనేని భాస్కరరావు, టీబీజీకేఎస్ నాయకులు శివాజీ, రాము, కోల్‌ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యార్లగడ్డ లక్ష్మయ్యచౌదరి, ముల్లంగి శివారెడ్డి, 14టైర్స్ లారీ ఓనర్ల సంఘం అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాసరావు, గుమాస్తాల సంఘం సభ్యులు ముస్తఫా, సూరి, మెకానిక్ యూనియన్ సభ్యులు కనకయ్య, కరిముల్లా, టీఆర్ఎస్ నాయకులు, లారీ ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

*అశ్వాపురం,ఆగష్టు02,ప్రభాతవార్త.*



గౌడ కులస్తుల ఆరాధ్యదైవం సర్దార్ సర్వాయి పాపన్న 377వ జయంతి వేడుకలను ఈ నెల 18న రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి అండెం గంగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. 365సంవత్సరాల క్రితమే గోల్కొండ ఖిల్లాను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్రంలో 25కోటలు కట్టించి,తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి అన్నారు.రాష్ట్రంలో 14శాతంవున్న గౌడ కులస్తులను కేసీఆర్ చిన్నచూపు చూడటం తగదన్నారు.

## నెస్ట్‌లో ప్రతిభ చాటిన మండల విద్యార్ధిని

*అశ్వాపురం,ఆగష్టు02,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని కట్టంవారిగూడెంకు చెందిన కట్టం శ్రీవల్లిక భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ పర్యవేక్షణలో జూన్ నెలలో భువనేశ్వర్‌లో నిర్వహించిన నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఎంట్రన్స్‌లో ఎస్టీ జాబితాలో 23వ ర్యాంకు,ఓపెన్ కేటగిరిలో 1231వ ర్యాంకు సాధించి భువనేశ్వర్ ఇన్సిట్యూట్‌లో సీటు సాధించింది.చిన్నతనంలోనే శ్రీవల్లిక తల్లిదండ్రులు మృతిచెందినప్పటికి,వాళ్ళ పెదనాన్న దగ్గర పెరిగి1 నుండి 4వరకు స్వగ్రామంలోనే,5నుండి 10వరకు భద్రాచలం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసించింది.ఇంటర్‌మీడియట్ వరంగల్‌లోని ట్రైబల్ ఎక్సలెంట్ కాలేజ్ ఆప్ ఎడ్యుకేషన్‌లో చదివింది.

## తల్లిపాల వారోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:*



అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మణుగూరు ప్రాజెక్టు పరిధిలోని శివలింగాపురం, ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీడీపీవో పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ముర్రు పాలు తాగడం వల్ల పిల్లల్లో వాధినిరోధక శక్తి, విటమిన్ ఏ, మాంసకృతులు లభిస్తాయన్నారు. పిల్లలకు తెలివితేటలు ఎక్కువగా ఉంటాయన్నారు. 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, 7వ నెల నుంచి 2సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం కేటగిరీ వారీగా అందించాలన్నారు. సూపర్‌వైజర్లు జి.సుశీల, భద్రమ్మ, పద్మ, సరోజిని, రాణి, సత్యవతి, దయామణి, విజయకుమారి, రాధ, పుష్ప, విజయ, రాణి, సుమలత, సుజాత, రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భగని నందు బొగ్గు ఉత్పత్తి చేపట్టాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని నందు బొగ్గు ఉత్పత్తి పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో సంక్షేమశాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు మంగళవారం బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వర్మ, మునిగెల రమేష్, సీహెచ్.అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వీఆర్‌ఏల నిరవధిక సమ్మె



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:*

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏలు నిరధికసమ్మెను నిర్వహిస్తున్నారు. 9వరోజు మంగళవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్‌ఏల సమ్మె శిబిరాన్ని మణుగూరు తహశీల్దార్ కే.నాగరాజు, ఆర్ఐలు లీలావతి, శ్రీనివాసరావులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు సాలయ్య, అనిల్, వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి, స్వప్న, ప్రశాంత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేకే-5 ఓసీలో భద్రత అవగాహన పక్షోత్సవాలు ప్రారంభం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీలో మంగళవారం ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి ఆగస్టు 14 వరకు నిర్వహించే పని ప్రదేశాల్లో భద్రతపై అవగాహన పక్షోత్సవాలు ప్రారంభించారు. సింగరేణి ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో ఓబీ వెలికితీతలో ఓబీ ప్రక్రియ అత్యంత ప్రధానమైందని, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ పనిలో భద్రత అనేది తప్పనిసరి కావున బొగ్గు ఉత్పత్తి



చేసేందుకు ప్రతి క్కొరూ వ్యక్తిగత రక్షణ పాటించాలని ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పని స్థలంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ఊహించని ప్రమాదాలు, పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. భద్రతపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల వలన ఉద్యోగులలో చైతన్యం ఉపయోగం చేకూరుతుందని, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఉత్పత్తి తీయాలని అన్నారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, ఓవర్‌మేన్ లింకన్ రాకేష్ శర్మ, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పిట్ కార్యదర్శి సంజీవరావులు పాల్గొన్నారు.

# భూహక్కు పత్రాల సమస్యపై పోడుగోడు పాదయాత్ర

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఆదిలాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం వరకు గిరిజన రైతులు ఎదుర్కొంటున్న భూ హక్కు పత్రాల సమస్యలు తెలుసుకునేందుకు పోడు గోడు పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాంబాబునాయక్ తెలిపారు. ఇల్లెందు జేకే కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ప్రధానంగా ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ పోడు రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. మాట తిప్పన కేసీఆర్‌కు గిరిజనుల సత్తా ఏమిటో చూపుతామన్నారు. ఈనెల 9వ తేదీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వేలాది గిరిజనులతో ప్రగతి భవన్ ముట్టడి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పోడు పట్టాలు సాధించే వరకు పోరాటం



చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు సతీష్‌నాయక్, ప్రేమ్‌చంద్ నాయక్, బర్మావత్ నాయక్, రేడ్యానాయక్, హరి, సురేష్, శివ, శ్రీను, సతీష్, లచ్చునాయక్, మంగిలాల్‌నాయక్, బోడ రమేష్, మాలోత్ పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఏఎంసీ, జెడ్పీ చైర్మన్లు



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సీఆర్‌పీఎఫ్ జవాన్ పావురాల లాలయ్య పార్థీవదేహానికి ఇల్లెందు మండలం సుభాష్‌నగర్‌లో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్‌హరిసింగ్‌నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యలు మంగళవారం వేరు,వేరుగా నివాళులర్పించారు. లాలయ్య జమ్మూ కాశ్మీర్‌లో విధులు నర్విఇస్తూ ప్రమాదవశాత్తు మిస్ ఫైర్ అయి మృతి చెందారు. ఆయన పార్థీవదేహాన్ని తన సొంతింటికి తీసుకొచ్చారు. పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, సుభాష్‌నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, అబ్దుల్ నబి, పెండ్యాల హరికృష్ణ, కంభంపాటి రేణుక, యలమద్ది రవి, గిన్నారపు రాజేష్, నీలం రాజశేఖర్, ఘాజి, పాలడుగు రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ముందుండాలి : డాక్టర్

*గుండాల, ఆగస్టు 2 ప్రభాతవార్త :*



ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించడంలో ముందుండాలని డిప్యుటీ డిఎమ్‌హెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను మంగళవారం సందర్శించారు. సిబ్బంది పనితీరు, రోగులకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వర్క్ రివ్యూ, టార్గెట్ అచీవ్‌మెంట్ నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాలని అన్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహనకల్పించి రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. రికార్డ్స్, డెలివరీరూం, వార్డ్స్, ల్యాబ్, ఫార్మసీ రూంలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రతినెల మొదటి మంగళవారం ఆశాడే సందర్భంగా ఆ కార్యక్రమంలో పాల్గొని ఆశాలకు పలు సలహాలు, సూచలనలు ఇచ్చారు. ఇర్ప అశ్వినికి కేసీఆర్ కిట్‌ను అందజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిచంద్, రామకృష్ణ, శ్రీహరి, పద్మ, ఏఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# పాఠశాలలో పరిశుభ్రత నిర్వహణ



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణిలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75 వారాల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంతో 73వ వారం పాఠశాలలో పరిశుభ్రత చర్యలు కార్యక్రమాన్ని మంగళవారం సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులతో పరిశుభ్రత చర్యలపై అవగాహన కల్పించినట్లు ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మంచి వాతవరణంలో ఉండటమే కాకుండా అనార్యోగాలు దరిచేరకుండా ఉంటాయన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను అందరు కలిసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, పి.సురేష్‌బాబు, జి.లక్ష్మినారాయణ, ఎస్.వీరభద్రయ్య, ఎ.శ్రీనివాస్, డి.మేరి, డి.కృష్ణవేణి, టి.ఉషారాణి, టి.జోత్స్న పాల్గొన్నారు.

# ఇల్లెందులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కోర్టు న్యాయవాది మల్లారెడ్డిని అతి దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ఇల్లెందు ప్రిన్సిపల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ తమపై దాడి చేయడం చాలా బాధాకరమైన విషయమని, ఏమైనా ఉంటే కోర్టు, చట్టాలు ఉన్నాయని, ఏదైనా చట్టపరంగా చూసుకోవాలే తప్ప న్యాయవాదులపై దాడులు చేయడం సమంజసం కాదని ఇది ఒక వికృత క్రీడగా భావించాలని మేదావులపై హత్యను తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు మల్లికార్జున్, బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఏజీపి కలవల సుధాకర్, సువర్ణపాక సత్యనారాయణ, మామిడి సత్యప్రకాష్, పీవీ నర్సయ్య, అజ్మీర రమేష్, దంతాల ఆనంద్, నాగేశ్వరరావు, రబ్బాని, బన్సీలాల్, వినయ్‌కుమార్, రవికుమార్‌నాయక్‌లు పాల్గొన్నారు.




# అభ్యసన సామర్థ్యాల పై దృష్టి సారించాలి



*టేకులపల్లి, ప్రభాతవార్త:*
ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కనీస అభ్యసన సామార్థ్యాలు సాధించేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ మూడు రోజుల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు పిల్లలలో ఉన్న సందిగ్ధ భావాలను తొలగించుటకు అంకితభావంతో పని చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి రేపు భావితరాల కోసం విద్యార్థులను తీర్చి దిద్దాలని సూచించారు. కార్యక్రమంలో యంఈవో ఠాకూర్ రాంసింగ్, ఉపాద్యాయని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికలకు ఫోక్ స్టార్ అవార్డు



*టేకులపల్లి,ఆగస్టు2 ప్రభాతవార్త:*
మారుమూల గిరిజన బాలికలకు నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా గిరిజన బాలికలకు ఫోక్ స్టార్ అవార్డు సాధించడం పట్ల మండల ప్రజలు హర్షం వెలబుచ్చారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఫోక్ స్టార్ అవార్డు టేకులపల్లి మండలంలోని మారుమూ కిష్టారం గ్రామానికి చెందిన గిరిజన బాలికలు కంగాల విజయ, మణుగూరు మండలానికి చెందిన సూరబాకా రమణ మంచిర్యాలలో అందుకున్నట్లు మంగళవారం తెలిపారు.20 సంవత్సరాల సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక పోటీలు నిర్వహించినట్లు ఆ పోటీలలో గిరిజన బాలికలు గెలుపొందడంతో పలువురు అభినందించారు.

# ఏడో తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు



*టేకులపల్లి,ఆగస్టు2 ప్రభాతవార్త:*
ఈ నెల 1 నుంచి 7వరకు టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో తల్లి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ కె. అనురాధ మంగళవారం తెలిపారు. టేకులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణి బాలింతలు తీసుకోవాల్సిన పలు జాగ్రతల గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు బోడ సరిత, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, తల్లులు, అంగన్వాడీ టీచర్ భద్రమ్మ, ఆయా సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం పూజలందుకుంటున్న అయ్యప్ప ఆలయం

**దమ్మపేట రూరల్,ఆగష్టు2 ప్రభాతవార్త :**

కార్తీకమాసం, శ్రావనమాసాలు వచ్చాయంటే చాలు హిందూసాంప్రదాయ భక్తులకు ఎక్కడలేని గుళ్ళు, గోపురాలు, మ్రొక్కుబడులు ఇలా ఒకటేమిటి అనేకం గుర్తుకు వస్తాయి కదా. అలాగే గ్రామంలో భక్తుల ఆర్ధికసహకారంతో నిర్మించుకున్న దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు నేడు



ఆధరణ లేక విలవిల లాడుతున్నాయి. నిత్యం దూప,దీప నైవేధ్యాలంటే చాలా ఖర్చులతో కూడుకున్న పని. అందుకని ఆలయాల నిర్మాణాలు చేయడం కష్టతరం కాదు- వాటిని నిత్యం పోషించడమే కష్టమని పూర్వపు రోజుల్లో పెద్దలు చెప్పిన మాటలు నిజం కాకపోలేదు సుమీ.ఆలయాలకు ఇదివరకు రాజుల కాలంలో కొంత మాన్యం (స్థిరాస్థి) అనేది ఉండేది. దానివలన వచ్చిన ఆదాయాన్ని వెచ్చిస్తూ, ఆలయాలను దిగ్విజయంగా నిర్వమించేవారు.

***ఇదంతా ఇప్పుడు ఎందుకంటే...***

మండల కేంద్రంలోని మందలపల్లి-దమ్మపేట రహదారిలో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఎట్టకేలకు అయ్యప్పదేవాలయాన్ని నిర్మించారు.





దానిలో ప్రతతి ఏటా పూజలు, అభిషేకాలు,భజనలు వంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరిగేవి. రానురాను ఆ ఆలయం యొక్క నిర్వహణ భారంగా మారడంతో గ్రామపెద్దలు ఎవరికి వారు చేసేదిలేక చేతులెత్తలేక ఎత్తేస్తున్నారు. ఆదాయం లేకపోయినా అప్పటివరకు సాయశుక్తల నిర్వహణ చేసిన వారు, ఆర్ధికంగా రేట్లు పెరగడంతో ఇబ్బందికరపరిస్థితులు తలెత్తాయి. అట్టి సమయంలో ప్రస్తుత కాలానికి ఆలయకమిటీ చైర్మన్‌గా పట్టణానికి చెందిన పోతినేని శ్రీరామ వెంకట్రావు భాద్యతలు తీసుకొని చలనం లేని ఆలయానికి కొద్దిగా ఊరటగా చిన్న చిన్న కార్యక్రమాలు చేయడం చేపట్టారు. మండల ప్రజలు,భక్తులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో ఆలయాన్ని నిత్యం నిర్వహిస్తున్నారు. వీరికి తోడుగా వెన్నంటి ప్రోత్సాహాన్ని కలిగిస్తూ ప్రతిరోజు నైవేధ్యాలు, నిర్వహణ, భాద్యతలు చేస్తున్న పసుమర్తి రామభద్రం, (ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ) ను పలువురు భక్తులు





అభినందిస్తున్నారు. ప్రతి శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతి అయిన రోజు కాబట్టి నిత్యం పూజలు, ప్రసాదాలు వితరణ చేస్తున్నారు. భక్తులకు గోత్రనామాలతో కాశీ నుండి ఆనంద్‌ఉపాధ్యాయ్ ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం అయ్యప్ప స్వామి వారికి భజనలు, పూజలు, తీర్ధ ప్రసాదాలు వితరణ, శుక్రవారం గాయిత్రీ మాతా, దుర్గా భవానీ. వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవార్లకు మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ దాతల సహకారంతో తీర్ధ ప్రసాదములు పంపిణీ చేస్తూ ఆలయ అబివృద్ధికి పాటుపడుతున్నవారిని భక్తులు ప్రశంసిస్తున్నారు. ఒకే ఆలయంలో అమ్మవారు, అయ్యప్పస్వామి, వెంకటేశ్వరస్వామి, వాసవీ మాతా, ఆంజనేయ స్వామి, శనిగ్రహ మంటపం ఉండటం విశేశం ఐనప్పటికి అయ్యప్ప స్వామికి ఇష్టమైన 18 మెట్లుతో ఆలయాన్ని నిర్మించడం బహుశా మన రాష్ట్రంలో నే మొట్టమొదటిగా భావిస్తున్నారు భక్తులు.




## ఎంపిడిఓకు పంచాయతీ కార్మికుల వినతి

**దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:**



మండలంలోని పంచాయతీ కార్మికుల యూనియన్ సభ్యులు ఎఐటియుసి ఆధ్వర్యంలో పలు సమస్యలపై మంగళవారం ఎంపిడిఓ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్మిక సంఘ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం దమ్మపేట గ్రామ పంచాయతీలో రూ.1500ల వేతనం పెంచుతున్నామని ఇచ్చిన తీర్మానం మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు అమలు చేయాలని కోరారు. రోజురోజుకి నిత్యావసర ధరలు, ఆర్‌టిసి చార్జీలు, కరెంట్ బిల్లులు, పెట్రోల్, డీజిల్ రేట్‌లు, కూరగాయలు విపరీతంగా పెరగడంతో పంచాయతీ కార్మికులకు ఇచ్చే రూ.8500లు ఎటూ సరిపోవట్లేదన్నారు. సుప్రింకోర్టు ఇచ్చిన జీవో ప్రకారం రూ.24వేల వేతనం ఇవ్వాలని, ఆరోగ్యభద్రత కల్పించాలని, ఇన్యూరెన్స్ చేయించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పందేటి చెన్నారావు, ప్రభాకర్, చిన్న సహదేవుడు, వెంకటేశ్వరావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏ ల సమ్మెకు కాంగ్రేస్ సంఘీభావం



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 02, ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోని తహశీల్‌దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవదికసమ్మెకు మండల కాంగ్రేస్ పార్టీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా మంగళవారం టి.పి.సి.సి మెంబర్, ములకలపల్లి జడ్పీటిసి సున్నం నాగమణి, మండల కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జ వనమా గాంధీ దీక్షా శిభిరాన్ని సం దర్శించారు. వి.ఆర్.ఏ ల సమస్యలు పరిష్కరిస్తానని కే.సి.ఆర్ అసెంబ్లీ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వి.ఆర్.ఏ లు చేస్తున్న సమ్మెకు కాంగ్రేస్ పార్టీ మద్దతుఇస్తుందని తెలిపారు. వీరి వెంట స్థానిక నాయకులు చల్లా పుల్లయ్య, పుల్లారావు, రామయ్య,ప్రసాద్, జమలయ్య, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వద్దు



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 02, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాదులతో పాటు విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి రమాంకాంత్ సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారంమండల కేంద్రంలోని పలు వీధులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు, చెత్త ఉంటే వాటిని తొలగించేందుకు స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండాప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈయన వెంట యం.పి.ఓ షబానా, కార్యదర్శి ఖాదర్, సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధిక వర్షాలు, వరదలు వలన అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని, అందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, గ్రామపంచాయతీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల వరద ముంపుకు గురైన పర్ణశాల పంచాయతీలోని పలు గ్రామాల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ .. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని త్రాగేనీటిని బాగా కాచి వడపోసి చల్లార్చిన తరువాతే త్రాగాలని, ఏదైనా జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళాలని ఆమె తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉండే వైద్యశాలలో ప్రభుత్వం వైద్యాధికారులను నియమించి 24 గంటలు ప్రజలకు వైద్యుడు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## భద్రాద్రి ఉద్యమంలో భాగస్వాములు కండి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలో సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో భద్రా చలం పట్టణం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పట్టణ సరిహద్దుల్లో ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని చేస్తున్న ఉద్యమానికి పట్టణ ప్రజలతో పాటు ఐదు పంచా యతీల ప్రజలు కలిసి రావాలని కోరుతూ కరపత్రాలను నాలుగవ రోజు విస్తృతంగా పంచిపెట్టారు. కరపత్రాలు పంచుతూ భద్రాద్రికొరకు జరిగే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మారెడ్డి శివాజీ, దారపునేని రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు కొలిపాక శివ, భరణి, హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల వర్గీకరణలో ఎస్సీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :**

తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంకు పంపే ప్రతిపాదనల్లో తెలుగు రాష్ట్రాలలోని ఏజెన్సీ జిల్లాలో ఎస్సీ కులాల జనాభా ప్రతిపాదిక ఆధారంగా అసెంబ్లీ నియోజకవర్గం స్థానం తప్పకుండా అవకాశం కల్పించే విధంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కృషి చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్‌సీహెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక హరితహోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గంలో 20 నుండి 30వేల ఓటు బ్యాంకు కలిగిన ఎస్సీ కులాలను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక రిజర్వేషన్ తొలగించబడ్డాయని, తిరిగి స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని, స్వతంత్రం 7 దశాబ్దాలు గడిచినా ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికంగా జీవిస్తున్న ఎస్సీ కులాలకు రిజర్వేషన్ అమలు చేయక తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజన్సీలోని ఎస్సీ కులాలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయంగా, వెనుకబటుతనానికి గురై అంధకారంలోకి నెట్టివేయబడ్డారని, ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజ్యాంగం పలు ఫలాలు అందడం లేదని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలకు స్థితిగతులను పరిశీలించి ఆదుకుని అండగా నిలవాలని ప్రభుత్వాలను కోరారు. ఎస్సీ కులాల మేధావులు, విద్యావంతులు హక్కులపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సమితి రాష్ట్ర, జిల్లా నాయకులు ఇనుము వెంకటేశ్వర్లు, గద్దల బాబురావు, పెట్టం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వితరణ

**చర్ల, ప్రభాతవార్త :**

గుంపెనగూడెం, మేడువాయి, తేగడ, దండుపేట గ్రామాలలో గోదావరి వరద ముంపుకు గురి అయిన కుటుంబాలకు అమెజాన్ సహకారంతో బాలవికాస్ వరంగల్ వారు మంగళవారం కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక బకెట్, 2 దోమతెరలు, 2 బరకాలు, 10 కొవ్వొత్తులు, సబ్బులు, ఆడవారికి ఒక కిట్టును అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్, ప్రచార కమిటీ కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్‌లు కోరం నాగేంద్ర, పోడియం మురళి, అలవాల పార్వతి, ఉపసర్పచర్ గోసుల మురళి, ఉద్యమ నాయకుడు పటాన్ మహబూబ్, తోటమళ్ళ రవి, ముత్యాల కిరణ్, పార్టీ సోషల్‌మీడియా ఇంచార్జ్ పంజా రాజు పాల్గొన్నారు.

# వేలం పాటల ద్వారా పెరిగిన ఆదాయం

**కారేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ అమ్మవారి దేవస్తానానికి సంబందించి దసరా జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్సులు పొందేందుకు మంగళవారం దేవాదాయశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. 1.10.2022 నుండి 10.10.2022 వరకు 10 రోజుల పాటు జరిగే జాతర మహోత్సవంలో కొబ్బరికాయలు, లడ్డు.పులిహోర, కొబ్బరిచిప్పలు, మిఠాయి అమ్మకం ఇతర దుకాణాలకు సంబందించి దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కె వేణుగోపాలాచార్యులు పర్యవేక్షణలో వేలం పాటలు నిర్వహించారు అయితే ఉసిరికాయలపల్లికి చెందిన గ్రామస్తులు జాతరకు సంబందించి నిర్వహణ కమిటిలో స్తానిక కమిటి ఏర్పాటుచేయాలని ఎండోమెంటు సిబ్బందితో వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో గ్రామస్తులు కమిటి ఏర్పాటు కోరుతూ ఎండోమెంటు ఇవోకు వినతిపత్రం అందజేసి వేలంపాటనుండి బయటకు వచ్చారు. అనంతరం జరిగిన వేలంపాటల్లో కొబ్బరికాయలు,



పూజాసామాగ్రి అమ్ముకునే లైసెన్సు హక్కుకు సంబందించి కోటిరెడ్డి 5లక్షల 5వేల రూపాయలకు పాడారు. గతంలో 3లక్షల 30వేల రూపాయలకు ఈ పాటలు నిర్వహించారు. అదేవిధంగా మిఠాయి విక్రయ లైసెన్సుకు సతీష్ అనే వ్యక్తి లక్షా 16వేలు, లడ్డు పులిహోర హకు 2 లక్షా ఆరువేలు, ఐస్క్రీం 26వేలు పాడారు. గత జాతరతో పోలిస్తే ఈ సారి వేలంపాటల ఆదాయం గణనీయంగా పెరిగింది పోటీదారులు అత్యంత ఉత్సాహంతో వేలంపాటల్లో పాల్గొన్నారు. పెనుగంచిపోలుకు సంబందించిన వ్యాపారాలే వేలంపాటలను దక్కించుకున్నారు. అదేవిదంగా మిగతా వేలంపాటకు సంబందించి వేలంపాటలు కొనసాగుతున్నాయి. ఈ సందర్బంగా ఇవో మాట్లాడుతూ తప్పనిసరిగా వేలం నిబంధనలకు అనుగుణంగా పాటదారులు చెల్లించాల్సిన ధరావత్సొమ్ము చెల్లించిన



తరువాతే జాతర సమయంలో విక్రయాలు కొనసాగించుకోవచ్చున్నారు బహిరంగ వేలం పాట కాలపరిమితి పదిరోజులు మాత్రమే అమలులో ఉంటుందని చెప్పారు. దేవస్తానం నిర్దేశించిన స్థలంలో తన స్వంత ఖర్చులతో మాత్రమే స్టాల్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి లడ్డు పులిహోర అమ్ముకునే ధరల విషయంలో భక్తుల నుండి ఏవైనా పిర్యాదులు వస్తే దేవస్తానం నియంత్రణకు లోబడి వ్యవహరించాలన్నారు లడ్డు, పులిహోర లైసెన్సు హక్కు పొందిన హెచ్చు పాటదారులు దేవస్తానానిక లడ్డు పులిహోరప్యాకెట్టు ఇవ్వాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఇన్సపెక్టర్ వెంకటేశ్వర్లు, ఎండోమెంటు సిబ్బంది మూడు మోహన్, పర్సా సాయికుమార్, గణితి నారాయణ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం వద్ద సిపిఎం నిరసన

**వైరారూరల్,ఆగస్ట్01,ప్రభాతవార్త:**

వైరా మండలంలో విప్పలమడక గ్రామంలో మధ్యలో నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ



2018లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నేటికి పూర్తి చేయడం లేదని అన్నారు. గ్రామంలో అర్హులు వంద మంది ఉంటే 60 ఇళ్ళు మంజూరు చేసి, 20 ఇళ్ళు నిర్మాణం ప్రారంభం చేసి మధ్యలో వదిలివేయడం జరిగిందని, వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సొంత స్థలాలు కలిగిన పేదలకు రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య, సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, శాఖ కార్యదర్శి కొల్లా వెంకటేశ్వరరావు, మురళి, పుల్లారావు, సత్యం, అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీకి 10 మంది అధికారుల నియామకం

### ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు, ఏడుగురు వార్డు అధికారులు

**వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీలో కొత్తగా పదిమందిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.గౌతమ్ ఆదేశాలు జారీ చేశారని వైరా మున్సిపాలిటీ కమీషనర్ వెంకటపతిరాజు తెలిపారు. విఆర్ఏలుగా విధులు నిర్వహిస్తున్న 10 మందిని వైరా మున్సిపాలిటీ కార్యాలయానికి కేటాయించారు. అందులో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లుగా, ఏడుగురు వార్డు అధికారులుగా బాధ్యతలు నిర్వహించనున్నారని తెలిపారు. జూనియర్ అసిస్టెంట్‌లుగా నేలకొండపల్లి మండలం నుంచి వచ్చిన షేక్ మహబూబ్అలి, ఏ.వెంకటేశ్వరరావు, ఇర్పాదేవిలు బాధ్యతలు చేపట్టనున్నారు. బోనకల్ మండలం నుంచి వచ్చిన ముగ్గురు, పెనుబల్లి మండలం నుంచి ఒక్కరు, సత్తుపల్లి నుంచి ఒకరు, తిరుమలాయపాలెం నుంచి ఒకరు, ఎర్రుపాలెం నుండి ఒకరు విఆర్వో నుంచి మున్సిపాల్ శాఖ అధికారులుగా వైరాలో వార్డు



ఆఫీస్ బాధ్యతలు నిర్వహిస్తున్నారని వైరా మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పది మందిని జిల్లా కలెక్టర్ గౌతమ్ మున్సిపాలిటీకి కేటాయించడం పట్ల పరిపాలన సౌలభ్యం కలుగుతుందని ఆయన తెలిపారు.

## తీజ్ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలి

**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

బంజారా ప్రజలందరూ ఒకేసారి ఒకేరోజు తీజ్ పండుగను జరుపుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయి కోరారు. మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ నెల 5వ తేదీ శ్రావణమాసం నుంచి 14వ,తేదీ ఆదివారం వరకు తీజ్ నిమజ్జనం జరుపుకోవాలన్నారు.5న గంవు గాలేరో 6న మొదటి శనివారం తీజ్ బోయరో 7న,బోరడితీజ్, 12న,డయోలితీజ్, 13న, గణగోర్‌తీజ్, 14న కడవతీజ్ నిమజ్జనం ఈ విధంగా గ్రామపెద్దలు సమక్షంలో తీజ్ పండుగను జరుపుకోవాలన్నారు.తీజ్ పండుగ ప్రత్యేకత ప్రతి ఏటా ఆగస్టులో జరిగే తీజ్ సంబురాలు అంబరాన్ని అంటినట్టు ముఖ్యంగా పెళ్ళికానీ యువతులు తమకు మంచి వరుడు కావాలని 9రోజులు గోధుమలు,శనగలు,మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. తీజ్ అంటే గోధుమనారు శ్రావణ మాసం ఉరుములు, మురుపులతో వర్షాలు కురిసిన సమయంలో ఆకాశం నుంచి కిందికి వచ్చే ఎర్రని వర్ణం కలిగిన ఆరుద్ర పురుగులను కూడా తీజ్ అంటారు.అంతటి అందమైన పురుగులు దేవుడు మనకోసం కిందికి పంపిస్తాడని ఈపురుగులు కనిపించినప్పుడు కన్నె పిల్లల మనసులో కోరుకునేది ఫలిస్తుందని గిరిజనుల నమ్మకం అన్నారు.9 రోజులు గోధుముల, శనగలు,మొలకలతో పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. పెళ్ళి కాని యువతులు ఎదురు తట్టలో పుట్ట మట్టిని తెచ్చి అందులో గోధుమ, శనగ, గింజలతో విత్తుతారు.9రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొలకలకు నీళ్ళు పోస్తూ



పూజలు చేస్తారు.8వ,రోజు మట్టితో బంజారా ఆరాధ్య దైవాల ప్రతిరూపాలను తయారు చేస్తారు.అబ్బాయిని (డోక్రా) అమ్మాయిని (డోక్రి) లుగా పేర్లు పెట్టి వీటికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పెళ్ళి చేస్తారు. ఆడపిల్లలు వధువుగా మగపిల్లలు వరుడిగా ఊహించుకుంటూ ఈ తంతులో పాల్గొంటారు.చివరి రోజు గ్రామ పెద్దలు ముత్తైదువుల ఆశీర్వాదాలతో డబ్బులతో అందరూ తీజ్ బుట్టలను సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు ఆటలతో అలరిస్తారని పేర్కొన్నారు. నిమజ్జనం జరిపి చివరి రోజు వేడుకలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు.




## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కారేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త**



శ్రావణమాసం సందర్బంగా మంగళవారం సింగరేణి మండలం కోటమైసమ్మ అమ్మవారి దేవస్తానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్దప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పర్సా ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు, కె వేణుగోపాలాచార్యులు, పర్సా సాయి కుమార్, గణితి నారాయణ,మూడు మోహన్ పాల్గొన్నారు

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**కారేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త**

సింగరేణి మండలం గాదెపాడు, టేకులగూడెం సెక్టార్లలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్బంగా తల్లిపాల విశిష్టత గురించి అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించే క్రమంలో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా గ్రామాలలో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాదెపాడు సర ్పంచ్ కేలోతు స్వప్నసూర్యకుమార్, అంగన్వాడీ సూపర్వైజర్లు,సిబ ్బంది రాజకుమారి నరసమ్మ, అనిత, పాల్గొన్నారు.

## ఎర్రబోడులో వీధిలైట్ల ఏర్పాటు

**కారేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఎర్రబోడు పంచాయతీలో మంగళవారం సర్పంచ్ కురసం సత్యనారాయణ పర్యవేక్షణలో వీదిలైట్లను ఏర్పాటుచేసారు. ఇటీవల కురిసిన బారీ వర్షాలతో విద్యుత్‌వైర్లకు కార్బన్ పట్టి ఎల్ఇడి బల్బులు వెలగకపోవడంతో వాటికి మరమ్మత్తు చేసారు. 106 స్థంభాలకు సిబ్బంది వీధిలైట్లు ఏర్పాటుచేసారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సిబ్బంది రాము,రమేష్ పాల్గొన్నారు.

## హనుమంతరావు అకాల మరణం

**వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:**



సమాచార హక్కు చట్టం రాష్ట్ర మాజీ అధ్యక్షులు తుమ్మా హనుమంతరావు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. తుమ్మా హనుమంతరావు ఆకస్మిక మృతి పట్ల వైరా మిత్రమండలి సభ్యులు వూరుకొండ వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, నూతి వెంకటస్వామి, నాగబతినతని భాస్కర్‌రావు, ఏడునూతల బుచ్చిరామారావు, షేక్ సోందు సాహెబ్, డివిఎస్.నారాయణ, లయన్స్‌క్లబ్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, నంబూరి మధు, నూకల ప్రసాదరావు, కొత్తా వెంకటేశ్వరరావు తదితరులు ప్రగాడ సంతాపం తెలియజేశారు.




## నాగేంద్రబాబుకి మానవతారాయ్ ఆర్థిక సహాయం



కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అగ్నిపథ్‌కి వ్యతిరేక నిరసనలో పాల్గొని బుల్లెట్ గాయమై కదల్లేని స్థితిలో కడు పేదరికంలో ఉన్న బాణోత్ నాగేంద్రబాబును ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని మంగళవారం సాయంత్రం టిపిసిసి అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ పిలుపునిచ్చారు. ఇటీవలే గాంధీ హాస్పటల్ హైద్రాబాద్ నుండి మండల పరిధిలోని రాళ్ళబంజర తన ఇంటికి చేరుకున్న బాణోత్ నాగేంద్రబాబును మానవతారాయ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎస్‌సిసి-సి సర్టిఫికేట్ ఉన్న బాణోత్ నాగేంద్రబాబుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రూ. 10 లక్షలు ఆర్థిక సాయం అందేలా కృషిచేయాలన్నారు. ఎంపి నామా నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనకున్నటువంటి ట్రస్టుల ద్వారా రోజువారి వైద్యఖర్చుల కోసం నాగేంద్రబాబుకి ఆర్థిక సాయం అందించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సి పల్లా రాజేశ్వరరెడ్డి తక్షణ సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, సత్తుపల్లి సొసైటి వైస్ చైర్మన్ గాదె చెన్నకేశవరావు, ఎంపిటిసి దామాల రాజు, కాంగ్రెస్ బిసి విభాగం మండల ప్రెసిడెంట్ పాశం నాగేశ్వరరావు, ఈశ్వరరావు, ఐ. కృష్ణ, ఫజల్‌బాబ, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భూక్య శివకుమార్ నాయక్, సీతారాములు, కర్నాటి వెంకటరెడ్డి, గుగులోత్ కృష్ణ, గుగులోత్ శివ, రవీంద్రబాబు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలి



తల్లాడ, ఆగష్టు 2, ప్రబాతవార్త

మండల ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవాంం జరిగింది. ఈ సమావేశానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్ష చసి వైద్య సిబ్బంది అంతా సేవయే పరమావధిగా భావించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండి త్వరితగతిన వైద్యసేవలు అందించాలని తెలిపారు. వైద్యసిబ్బంది తాము సేవలు అందించేపుడు మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు తమ వద్దకు వచ్చే పేషంట్లుకు ఎంతో ఓపికగా సహనంతో వారు చెప్పే విషయాలను అర్ధం చేసుకుని వారికి ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని అన్నారు. గత ఏప్రియల్ నెల నుండి ఇప్పటివరకు ప్రభుత్వ ఆసుపత్రిలో 29 మందికి జిల్లాలోనే ఎక్కువ సహజ ప్రసవాలు చేసినందుకు వైద్యసిబ్బందిని అభినందించారు. కళావతి స్టాఫ్‌నర్సుని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలంతా ప్రవేటు వైద్యుల వద్దకు పోయి సమయం, డబ్బు వృదా చేసుకోకుండా ప్రబుత్వ వైద్య సేవలు పొందాలని ఎంపిపి సూచించారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ వి నవ్యకాంత్, ఎంపిడివో రవీందర్‌రెడ్డి, పల్లె దవాఖానా వైద్యులు, పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు, హెల్త్ సూపర్వైజర్స్, కె పెద్ద పుల్లయ్య, వసంతకుమారి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తల్లాడలో విఆర్ఎల వంటావార్పు

తల్లాడ, ఆగష్టు 2, ప్రభాతవార్త

విఆర్ఎలు తమ న్యాయమైన సమస్యల పరిషా ్కరం కోసం చేపట్టిన దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విఆర్‌లు వంటావార్పు చేసి ప్రభుత్వపై నిరసనగళం విప్పారు. ఈ సందర్భంగా విఆర్ఎలకు పలు పార్టీలతో పాటు రెవిన్యూ సిబ్బంది సంపూర్ణ మద్దతు ప్రకటించి వంటావార్పులో మద్దతు తెలిపారు. రెవిన్యూ వ్యవస్థలో ఎంతో కీలకమైన విఆర్ఎ వ్యవస్తను సమూలంగా నాశనం చేసిన కెసిఆర్ ప్రభుత్వం విఆర్ఎలకు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను కార్యరూపం దాల్చకపోవడంతో



సమ్మె చేపట్టాల్సి వచ్చిందని బాద్యులు తెలిపారు

తాహశీల్దార్ సంఘీబావం

తాహశీల్దార్ గంటా శ్రీలత విఆర్ఎల సమ్మెకు సంఘీబావం తెలపటంతోపాటు వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేసారు. ఈ



కార్యక్రమంలో డిటి వనజ, గిర్దావర్ రాధిక, సినీయర్ అసిస్టెంటు సుజాత, ఎఎస్ఓ తిరుపతిరావు, పాల్గొనగా కార్యక్రమంలో అధ్యక్షులు మీర్జా జానిషరీఫ్, కోటా శ్రీనివాసరావు, తలారి శ్రీను, షేక్ మోహిద్దీన్, మస్తాన్, లూర్దు, గంధం నరసింహారావు, నల్గొండ శ్రీను, రమాదేవి, ఎస్‌కె దాదాసాహెబ్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

పెనుబల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త



టిపిసిసి అధికార ప్రతినిధి మానవతారాయ్, మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణల ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం, మండాలపాడు, గొల్లగూడెం, మొండికుంట గ్రామపంచాయితీలకు చెందిన పలువురు సోమవారం రాత్రి టీఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీఆర్ఎస్‌కి చెందిన కర్రి మల్లయ్య, కర్రి రామారావు, తోట వెంకటేశ్వరరావు, తోట మోహన్‌రావు, గాయం వెంకటేశ్వరరావు, గాయం నరసింహ, నాగ బాలకృష్ణ, నాగ వెంకటేశ్వరరావులకు మానవతారాయ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మొండికుంట గ్రామపంచాయితికి చెందిన నెల్లూరు అశోక్, పెద్దినేని కృష్ణయ్య, కాపు రవి, గౌర శివరాం ప్రసాద్, లింగనబోయిన రామకృష్ణ, బీరెడ్డి చెన్నారెడ్డి, బీరెడ్డి సాయిరెడ్డి, నెల్లూరి కిట్లుతో పాటు టిడిపి నుండి కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరాయి. వీరికి మానవతారాయ్, నున్నా రామకృష్ణలు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరి రావి నాగేశ్వరరావు, సత్తుపల్లి సొసైటి వైస్ చైర్మన్ గాదె చెన్నకేశవరావు, లంకపల్లి వైస్ ప్రెసిడెంట్ మామిండ్ల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసిల ఐ కృష్ణ, సత్తుపల్లి మైనార్టి పట్టణ అధ్యక్షులు ఫజల్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో తల్లి పాల వారోత్సవాలు



తల్లాడ, ఆగష్టు 2, ప్రబాతవార్త

తల్లాడ మండలం అన్నారుగూడెంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. గర్బిణీలకు శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు., ఎంపిపి దొడ్డ శ్రీను మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గర్బిణీ, బాలింతలకు వివరించారు. సర ్పంచ్ మారెళ్ల మమత మాట్లాడుతూ ముర్రుపాలు ఎలా పటి ంచాలో వివరించారు. సూపర్వైర్ హబిబునిష్ మాట్లాడుతూ గర్బిణీ దశ నుండి తల్లిపాలు ఎలా పట్టాలి వాటి ప్రయోజనం ఉపయోగం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం రమేష్, సర్పంచ్, సూపర్వైజర్ , హెచ ఎం, సరోజని, అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, గర్బిణీలు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలమోహన్‌రెడ్డికి సండ్ర నివాళులు

తల్లాడ, ఆగష్టు 2, ప్రబాతవార్త

నారాయణపురంకు చెందిన కర్నాటి బాలమోహన్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బాలమోహన్‌రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాసరావు, రెడ్డం వీరమోహనరెడ్డి, ెదుగ్గిదేవర వెంకట లాల్, దూపాటి భద్రరాజు, దామోదర్ ప్రసాద్, విష్ణుమో హన్‌రావు , నారపోగు వెంకట్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్ పాల్గొన్నారు



## మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీను అమలుపరచాలి



కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 3 వేలు ఇస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీను వెంటనే అమలుపరచాలని సీఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. శింగు నరసింహారావు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్దులకు మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రభుత్వమే నేరుగా సరుకులు అందించాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా 5వ తేదీకల్లా వేతనాలు, బిల్లులు చెల్లించాలని, వంట పాత్రలు ప్రభుత్వమే ఇవ్వాలని, భీమా సౌకర్యం రూ. 10 లక్షలు కల్పించాలని, వంట గదులు, మంచినీటి సౌకర్యం పూర్తి స్థాయిలో కల్పించాలని, ప్రతి సంవత్సరం నాలుగు జతల దుస్తులు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం ఆర్డిఓకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దండు ఆదినారాయణ, దామా దయాకర్‌రావు, పాగా సత్యావతి, చిట్టెమ్మ, మారెమ్మ, అలివేలు, రమ్య, వెంకటరత్నమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి

కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త



కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 349 మంది విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం పాఠశాల హెచ్ఎం జి. మాధవరావు అధ్యక్షతన మంగళవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్ బానోత్ రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి బానోతు రాములు, ఐకెపి ఏపిఎం వెంకట దాసు పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు (బిస్మిల్లా గ్రూప్) కల్లూరు వారు దుస్తుల్ని కుట్టి తీసుకని వచ్చి అందజేయగా పాఠశాల కల్లూరు యూనిఫామ్స్ ఇంఛార్జి మట్టపర్తి శ్రీనివాసరావు, పిడి టి. లక్ష్మి నరసయ్య, పీఈటి పి. వీరరాఘవయ్య పిల్లలకు తరగతుల వారీగా యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. తెలంగాణ విద్యాశాఖ ఆదేశాలతో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని పాఠశాల హెచ్ఎం జి. మాధవరావు తెలిపారు.

## నేడు కల్లూరులో ప్రతి షాప్‌కు గోడ గడియారాల పంపిణీ

కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త



మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా కల్లూరు పట్టణంలో బుధవారం ఉదయం 9 గంటలకు దారా రామారావు గృహం నుండి కల్లూరు పట్టణంలో ప్రతి షాప్‌కి ఆహ్వాన పత్రికతో పాటు గోడ గడియారం పంపిణీ ఉన్నందున పొంగులేటి, మట్టా, మువ్వా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అలాగే గుర్రం పెద్ద శ్రీనివాస్ గృహం నందు భోజన కార్యక్రమం కల్పించినట్లు నాయకులు, అభిమానులు ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీరాజగోపాలస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కందాళ పూజలు

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంలోని శ్రీరాజగోపాల స్వామి దేవాలయం నందు నూతన ధ్వజస్థంభం పున్హప్రతిష్టాపన జరిగి 41వ రోజు అయిన సందర్భంగా మంగళవారం దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. తొలుతఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డికి శ్రీరాజగోపాలస్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు, దేవాలయం ఈవో పి.నారాయణాచార్యులు, దేవాలయం అర్చకులు ముడుంబై రామానుజా చార్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ 5వ వార్డు మెంబర్ గొలుసు రవి భార్య సత్యవతి ఇటీవల ప్రమాదవశాత్తు క్రిందపడి గాయపడిన విషయం తెలుసుకున్న శాసనసభ్యుడు కందాళ



ఉపేందరరెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అలాగే, అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ తోట వెంకటేశ్వర్లును ఆయన పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన ముత్తినేని అనంతరామయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అంతేకాక ఇటీవల పితృవియోగంకు గురైన ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్‌ను ఆయన పరామర్శించారు. అంతకు ముందు మృతుడు రేగూరి రాజలింగం చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్థానిక పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ బాజా నాగేశ్వరరావు, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, స్థానిక పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొలుసు రవి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి బిజేపి వల్లనే డబుల్ ప్రమాదం: కూనంనేని

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

బిజేపి వల్లనే దేశానికి డబుల్ ప్రమాదం పొంచి ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంభశివరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోడికి ఆదాని, అంబానీల పై ఉన్న ప్రేమ ప్రజల పై లేదని విమర్శించారు. మండల సిపిఐ పార్టీ 16వ మండల మహసభ మంగళవారం సదాశివపురం గ్రామం నందు జరిగింది. పార్టీ కార్యాలయంను కూనంనేని సాంభశివరావు ప్రారంభించారు. , సిపిఐ పార్టీ జండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు ఎగురవేసారు. అనంతరం జరిగిన సమాశేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ సంపదన పారిశ్రామికవేత్తలైన అదాని, అంబారనీలకు కట్టబెటుడుతున్నారని ఆయన ఆరోపించారు. దేశంలోని 500 పబ్లిక్ సెక్టార్ యూనిట్ లను



ప్రధాని నరేంద్రమోడి అమ్మకానికి పెట్టారని ఆయన అన్నారు. బిజేపి ప్రభుత్వం దేశాన్ని, ప్రజలను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. బిజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత 180 కోట్ల నల్లదనాన్ని బయటకు పంపారని ఆయన ఆరోపించారు. జాతీయత, మతం, దేశభక్తి పేర్లతో దేశ ప్రజలను ప్రధాని తప్పదోవ పట్టిస్తున్నారని ఆయన చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజేపి, టిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోస ం చేస్తోన్నాయని ఆయన విమర్శించారు. రాభోయే ఎన్నికలలో సిపిఐ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన చెప్పారు. ప్రజలకు కమ్యునిస్టుల అవసరం ఇప్పుడు ఎంతో ఉందన్నారు. డబ్బులు ఉన్నవాడే పోటీ చేసే సంస్కృతి తెచ్చింది బిజేపి పార్టీయేనని ఆయన అన్నారు. నిజమైన దేశభక్తులు, త్యాగాలు చేసింది కమ్యునిస్టులేనని ఆయన చెప్పారు. బిజేపి నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియచేయాల్సిన భాద్యత కార్యకర్తలదేనని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు మహ్మద్ మౌలానా, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తియా శ్రీను, బాగం నర్సింహరావు, కనకబండి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను భయాందోళనలకు గురి చేయవద్దు

**-జిల్లా ఎన్ఎస్‌డి అధికారి డాక్టర్ కోటిరత్నం**

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

తప్పుడు రాతలతో ప్రజలను భయాంధోళనలకు గురి చేయవద్దని జిల్లా ఎన్‌సిడి అధికారి డాక్టర్ కోటిరత్నం వెల్లడించారు. చెన్నారం గ్రామంలో 50 మంది క్యాన్సర్ పేషంట్‌లు ఉన్నారని ఇటీవల ఒక దినపత్రికలో (వార్త కాదు) వచ్చిన కధనాన్ని ఆమె తప్పు పట్టారు. మంగళవారం చెన్నారం గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో భాదపడుతున్న 13 మంది రోగులను ఆమె పరామర్శించి వారి ఆర్యోగ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోదులబండ పిహెచ్‌సిలో డాక్టర్ కోటిరత్నం మాట్లాడుతూ చెన్నారం గ్రామం నందు



2005లో 11మందికి వ్యాధి నిర్దారణ పరీక్షలు చేసి క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించామని ె చెప్పారు. 2019లో మరొక ఇద్దరికి వ్యాధి నిర్దారణ పరీక్ష చేసి క్యాన్సర్‌కు గురైనట్లు తేలిం దన్నారు. వారిలో పెద్దపేగు క్యాన్సర్ బాధితులు ఒకరు, గర్భాశయ క్యాన్సర్ బాధితులు ఇద్దరు, నోటి క్యాన్సర్ బాధితులు ఒకరు, బోన్ క్యాన్సర్ ఒకరు చొప్పున ఉన్నారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు కూడా కొత్తగా ఒక్క క్యాన్సర్ కేసు నమోదు కాలేదని ఆమె చెప్పారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 2వేల మంది వరకు క్యాన్సర్ వ్యాధి కేసులు ఉన్నట్లు ఆమె చెప్పారు. ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా మందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అహర నియమాలను తప్పని సరిగా పాటించాలని ఆమె చెప్పారు. 30 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా విఐఎం టెస్టులు చేయించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో మెడికల్ కోఆర్డినే టర్ సత్యానా రాయణ, హెచ్ఇవో గోపికృష్ణ, సూపర్‌వైజర్ మన్నన్, ఏఎన్ఎం లలితకుమారి, డాక్టర్ వీరబాబు, ఆశవర్కర్ రమణ పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టకరం

*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టకరమని ఎంపీపీ బానోత్ సునీత, సూపర్‌వైజర్ ఎం.పార్వతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కామేపల్లి మండలం మున్సిఫ్ బంజర అంగన్వాడీకేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై గర్భిణీలు, బాలింతలకు మంగళవారం అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించాలని కోరారు. డబ్బా పాలు వద్దు.... అమ్మ



పాలె ముద్దు అన్నారు. తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పోతపాలు వలన బిడ్డకు కలిగే ప్రయోజనం శూన్యమన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సిడీపీవో నారపరాజు దయామణి సూచనల మేరకు



నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎల్.సురేష్, అంగన్వాడీ టీచర్లు పి.సావిత్రి, కె.సుగుణ, ఏ.జ్యోతి, ఏ.సైదమ్మ, భద్రి, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికి ధర్నా

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఎస్ఎఫ్ ఐ, డివై ఎఫ్ఐ, ఐద్వా, కేవిపిఎస్ మండల కమిటీ లు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆతర్వాత మండల డిప్యూటి తహసీల్దార్ ఇమ్రాన్‌కు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, షేక్.మజీద్, ఎరదేశి నర్సింహరావు, పెద్దిరాజు నరసయ్య, కూచిపూడి శ్రీదేవి, బలుసు ప్రమీల, తిరుపతిరావు, ముక్తవరపు రత్నకిశోర్, కేవి చారీ, మహమ్మద్, సామాల మల్లిఖార్జున్, చింతలపాటి భాస్కర్, మధు, చెరకు శ్రీను, ధరావత్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మండల సిపిఐ కార్యదర్శిగా 'కర్నాటి'

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శిగా మరొక పర్యాయం కర్నాటి భానుప్రసాదు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళ వారం సదాశివపురం గ్రామం నందు మండల సిపిఐ పార్టీ 16వ మహసభ జరిగింది. ఈ మహసభలో మండల సిపిఐ సహయ కార్యదర్శులుగా మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తియా శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## ఎస్సీబిసి కాలనీ సిపిఐ కార్యదర్శిగా అయోధ్య

*నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి గ్రామ (ఎస్సీబిసి కాలనీ) సిపిఐ పార్టీశాఖ కార్యదర్శిగా కాశబోయిన అయోధ్య మంగళవారం ఎన్నికైనారు. అయోధ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అర్హత ఉన్న నిరుపేదలు అందరికి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలని, 55 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఫెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుడిగ కృష్ణయ్య, మద్దెల కాళహస్తి, బాబు, పసుపులేటి శ్రీను, యలగందుల వెంకటనారాయణ, శ్రీను, కే.భద్రమ్మ, కందికొండ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలి



*పినపాక, ఆగష్టు02, ప్రభాతవార్త.*

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏలు గత తొమ్మిది రోజులుగా చేస్తున్న సమ్మెకు మంగళవారం మండల పాత్రికేయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. రెవెన్యూశాఖ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పేస్కేలు, ఉద్యోగభద్రత, 55యేండ్లు నిండిన వీఆర్ఏలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, అర్హులైనవారికి ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సనప భరత్, ప్రధాన కార్యదర్శి బిల్లా నాగేందర్, కోశాధికారి కీసర శ్రీనివాసరెడ్డి, బొల్లె నరేష్, కట్టా శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్ , బాలకృష్ణ, వీరభద్రం పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 2

జిల్లాలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఖమ్మం మున్సిపల్ పరిధిలో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాల పురోగతని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. వై.ఎస్.ఆర్.నగర్‌లో 4 బ్లాకుల్లో జి.ప్లస్ 2లో చేపడుతున్న 96 ఇండ్లను ఆయన పరిశీలించారు. 2 బ్లాకుల్లో 48 ఇండ్ల నిర్మాణం పూర్తగు దశలో ఉన్నట్లు చిన్న చిన్న పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. అనంతరం కేసీఆర్ కాలనీ సందర్శించి నివాసముంటున్న లబ్ధిదారులను ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టర్ అడగగా అక్కడి వారు అన్ని సౌకర్యాలు కరెంట్, త్రాగునీరు వసతులు బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అల్లీపురంలో నిర్మిస్తున్న 144 ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి శానిటరీ, నీటిసరఫఋా తలుపులు, కిటికీలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మల్లెమడుగు గ్రామంలో నిర్మిస్తున్న 192 గృహనిర్మాణాలను పరిశీలించారు. అక్కడి ఇంజనీరింగ్ అధికారులను పూర్తిగా వ్యక్తిగత శ్రద్దతీసుకొని పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా డీఆర్వో శిరీష, ఆర్.అండ్.బి. ఇ.ఇ. శ్యామ్‌ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ ఇ.ఇ. తానాజి, డి.ఇ.రాజు, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ అధికారులు ఉన్నారు.





# ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారంగా అడుగులు

-ముంపు గ్రామాల ప్రజలకు పక్కా గృహాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించే స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్థల పరిశీలన

-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం గోదావరి వరదల సమయంలో దిన దిన గండంగా ఉంటున్న గోదావరి నదీ పరివాహక గ్రామాల ప్రజలకు శాశ్వతంగా సురక్షిత ప్రాంతాలలో నివసించేందుకు అడుగులు ముందుకు పడుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వరదల సమయంలో భద్రాచలం వచ్చిన సందర్భంగా గోదావరి ముంపు ప్రజలకు రూ.1000కోట్లలతో శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని ప్రకటించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవల గోదావరి వరదలకు దుమ్ముగూడెం మండలంలో సున్నంబట్టి, ఎం.కాశీనగరం, వర్క్‌షాపు గ్రామాలు పూర్తిగా నీట మునిగి ఇండ్లు నేలమట్టం అయ్యాయి. ముందుగా సున్నంబట్టి, ఎం.కాశీనగరం గ్రామాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఇండ్లు నిర్మించేందుకు స్థల పరిశీలన చేయుటకు జిల్లా కలెక్టర్ అనుదీప్ మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. తొలుత మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో మాట్లాడి స్థల పరిశీలనకు వెళ్ళారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ సెంట్రల్ అసిస్టెంన్సీ నిధులు రూ.2 కోట్లలతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థల సేకరణ కోసం దుమ్ముగూడెం రెవెన్యూ గ్రామపరిధిలోని పిహెచ్‌సీ వెనక భాగంలో ఉన్న సర్వే నెంబర్ 164,165లో 8 ఎకరాల భూమిని పరిశీలించారు. అలాగే సర్వేనెంబర్ 170లో ఒక ఎకరా స్థలాన్ని అంజిపాక క్రాస్ రోడ్డు వద్ద పరిశీలించారు. అనంతరం వరద బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం కోసం దుమ్ముగూడెం రెవెనూ గ్రామంలోని సర్వేనెంబర్ 176/1లో నాలుగు ఎకరాల 60 సెంట్లు, రామచంద్రాపురం రెవెన్యూ గ్రామంలో 32/3 సర్వేనెంబర్‌లోని 14.35 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.





**-దుమ్ముగూడెం కరకట్ట పటిష్ఠ పరుస్తాం**

ఇటీవల గోదావరి వరదలు వచ్చిన సమయంలో దుమ్ముగూడెం గ్రామం చుట్టూ ఉన్న కరకట్టలు అక్కడక్కడ బొంగలు ఏర్పడి బలహీన పడ్డాయి. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద నావిగేషన్ కెనల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ దుమ్ముగూడెం గ్రామం చుట్టూ ఉన్న కరకట్టతో పాటు హెడ్‌లాక్స్ నుండి మెయిన్‌రోడ్డును కలిపే ఎటిగడ్డును సైతం పటిష్ఠ పరుస్తామని ఆయన తెలిపారు. జేఈ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, సీ.ఐ దోమల రమేష్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంస్థ నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

## - మణుగూరు ఏరియా జీఎం

## రమేష్‌తో సమీక్షా సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణ, డైరెక్టర్(ఫైనాన్స్, పీ అండ్ పీ, పా) ఎన్.బలరామ్‌లు అన్నారు. మంగళవారం మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్‌తో ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత, ఓబీ వెలికితీత, బొగ్గురవాణా, యంత్రాల వినియోగం తదితర అంశాలపై వారు వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీవర్షాల వల్ల ఓపెన్‌కాస్ట్ గనుల్లో భారీగా వర్షపునీరు చేరి బొగ్గు ఉత్పత్తికి విఘాదం కలిగిందని, ఈ వర్షపునీటిని డిపార్ట్‌మెంటల్, ఔట్‌సోర్సింగ్ ద్వారా బయటికి పంపేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యం 74మిలియన్ టన్నులు సాధించేందుకు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బొగ్గు ఉత్పత్తితోపాటు రవాణా సక్రమంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(కేపీయూజీ)నాగేశ్వరావు, ఏజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఎంఎన్‌జీ ఓసీపీవో శ్రీనివాసచారి, డీజీఎం(ఈఅండ్ఎం) నర్సిరెడ్డి, డీజీఎం(ఐఈడీ) వెంకట్‌రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) సురేష్, ఐటీ ప్రోగ్రామర్ ఎస్.సురేష్ పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ పథకానికి లబ్ధిదారులను గుర్తించి లబ్ధిపొందేలా చేయాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 2 - ప్రభాతవార్త:

పీఎం కిసాన్ పథకానికి లబ్ధిదారులకు గుర్తించి లబ్ధిపొందేలా చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అర్హులైన రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వర్తింపజేసే అంశంపై వ్యవసాయ, ఉద్యాన, లీడ్ బ్యాంక్ అధికారులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 2018 నుంచి ప్రారంభమైన ఈ కేంద్ర ప్రభుత్వ పథకంతో పాటు ప్రతీ నాలుగు నెలలకు రెండు వేల రూపాయల చొప్పున మొత్తం మూడు విడతలుగా ఆరు వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, ఏప్రిల్ నుంచి జూలై 2022 వరకు ఉన్న 11వ విడత మొత్తం మన జిల్లాలో ఇప్పటి వరకు 51,196 మంది రైతులకు రూ.10.24 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. జిల్లాలో మొత్తం 71,710 మంది రైతులకు లబ్ధి అందాల్సి ఉండగా ఇప్పటి వరకు 51,196 మంది రైతులను నమోదు చేశామని, మిగిలిన 20,514 మంది రైతులను నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఏవో అభిమన్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, లీడ్ బ్యాంక్ ఆఫీసర్ శ్రీనివాస్, సహాయ కోశాధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ ఏడీ ఏ రవికుమార్‌లు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవ రులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూ జలు అనంతరం స్వామిఎ -ారి కళ్యాణ మూర్తుల ను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు.








